
శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై ! సద్గురు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీకీ జై !!



శ్రుతుల లోపలి శ్రుతివి నీవే,
కృతులకే ఆకృతివి నీవే...

ఆశ్రిత రక్షకుడు
జగద్వంద్యుడు
దార్శనికుడు
ఘటనా ఘటన సమర్థుడు
మహాత్ముడు
దైవం
సద్గురువు
వైతాళికుడు
పూజనీయుడు
అనన్య సాయిప్రేమికుడు
మహర్షి
సుజ్ఞాని
సర్వజ్ఞుడు
సర్వసమర్థుడు



ఏది చరిత! ఏది కవిత!
లేదు నిను వర్ణించే చతురత...

మహాత్మా! మహర్షి!
మా తొలి చదువులు నీవై... అడుగడుగూ ఆనందజీవన వెలుగై...
అనంత సాయిభక్తి సుధారస సారమై... సాయిప్రేమ శ్రుతిని మా జీవనగతిగా మలిచావు...
సర్వాహ్లాదన సమ్మోహనుడవై... అపార జ్ఞాననిధివై, ఆశ్రిత పెన్నిధివై...
అనన్య సాయిభక్తి ఆచార్యుడవై...
సమత మమతల మానవతా మహత్వమై...
మా ప్రతీ కృతికి ఆకృతిగా నిలిచావు...

- గురుకృప -

# గురుకృప

శ్రీరామనవమి సంచిక



ఒకవేళ మీరు ఏదైనా సాధన చేయాలని అనుకుంటే ఆ సాధన మీలోని ఏదో ఒక అవసరానికి సమాధానంగా ఉండాలి. మీరు నిద్రపోవడం, తినడం, స్నానం చేయడం, పళ్ళు తోముకోవడం మొదలైన వాటిని ఎలాగైతే చేస్తారో సాధన కూడా అలాగే ఉండాలి. మీరు ఈ పనులన్నీ ప్రతిరోజూ చేస్తారు. కానీ, “నేను తినడాన్ని సాధన చేస్తున్నాను. పళ్ళు తోముకోవడాన్ని సాధన చేస్తున్నాను” అని అంటారా? అనరు కదా! నిజానికి ప్రతిరోజూ మీరు ఈ సాధనలు చేస్తున్నారు. వాటి వలన కలిగే ప్రయోజనాలను పొందుతున్నారు. అయినప్పటికీ మీరు వాటిని సాధనలుగా భావించరు. అవి మీ అవసరాలు. ఆ అవసరాలను తీర్చుకోకపోతే వాటి వలన కలిగే ప్రయోజనాలను మీరు కోల్పోతారు. మీకు అసౌకర్యంగా ఉంటుంది. అందుకని తినడం, నిద్రపోవడం, స్నానం చేయడం ఎలా చేస్తున్నారో బాబాను కూడా అలాగే గుర్తుపెట్టుకోండి. అపుడు అది నిజమైన సాధనవుతుంది. ఒకవేళ మీరు ఏ సాధనైనా చేయవలసి వస్తే దానిని ఈ పద్ధతిలో చేయండి.

ఆహారం తీసుకోవడం మీలో ఆకలి అనే అవసరాన్ని తీరుస్తుంది. అలాగే బాబాను గుర్తుపెట్టుకోవడం కూడా మీలోని ఒక అవసరాన్ని తీర్చాలి. అదీ నిజంగా గుర్తుపెట్టుకోవడం అంటే, స్మరణ అంటే. అలా కాకపోతే ఈ స్మరణ వలన ఎటువంటి ప్రయోజనం లేదు. మీరు బాబా నామాన్ని లక్షలసార్లు జపించినా ఉపయోగం లేదు. బాబానామాన్ని జపించాలనుకునేవారికి నేను సాధారణంగా ఇదే విషయాన్ని చెబుతుంటాను. మీరు బాబా నామాన్ని పది లక్షలసార్లు చేయాలనుకుంటే చేయండి మంచిదే కానీ అది మీలోని అవసరానికి సమాధానం కానపుడు ఊరకనే అలా పలకడం వలన ఏమిటి ప్రయోజనం? అనుక్షణం బాబా యొక్క మహిమ, బాబా యొక్క శక్తిని అనుభవించేటట్లుగా ఉండాలి మనం. ఆ అనుభవించేదానికి అడ్డంగా ఉండేది ఏదైనా తీసెయ్యండి.

– శ్రీబాబూజీ



**గురువుగారు :** నేను 10 గంటలకు వస్తాను. ఒక్కోసారి 11 గంటలకు వస్తాను. ఒక్కోసారి రాను నాకు బుద్ధి పుట్టకపోతే... వేచి చూస్తుంటారు. తిట్టుకుంటూ వేచి చూస్తారా? ఛీ ఏంటి ఈ బతుకు ఇట్లా అయిపోయింది అనుకుంటుంటారా? అది సబూరి. రోజూ బొచ్చెడు సబూరి ఇస్తున్నాను నేను మీకు (నవ్వులు). ప్లెంటీ, ఆ ప్రేమ వల్ల మీకు నిష్ఠ వస్తుంది. నిష్ఠగా కూర్చున్నారు కదలకుండా, ఆ ఇంకేమి ఇస్తారులే సత్సంగం అని అనుకోలా! నిష్ఠగా కూర్చున్నారు, ఓర్పుతో కూర్చున్నారు, సంతోషంతో కూర్చున్నారు. ఇదంతా దేని వల్ల వచ్చింది, నాపట్ల మీకు ఉండే ప్రేమ వల్ల వచ్చింది. ఇంక దేనివల్లా రాలా! ఎవరో చెప్తే జరిగింది కాదు. ఈ రెండింటినీ నిష్ఠ, సబూరి అంటారని మీకు తెలియదు. ఆ రెండు పదాలకు మీకు అర్థం కూడా తెలియదు. తెలుసుకోవలసిన అవసరం కూడా లేదు. ఇదే నిష్ఠ, సబూరి అంటే.

ఏదైనా ఒక పని చేస్తే దాని పూర్తి బాధ్యత నీదే అవుతుంది. పని చక్కగా జరిగితే దానికి కారణం నీ శ్రద్ధ, సామర్థ్యం అనీ, పని సరిగ్గా జరగకపోతే దాని వైఫల్యానికి కారణాలు చూపుతూ ఇంకెవరి మీదన్నా తప్పు నెట్టేయడం సరికాదు. ఎవరైనా ఒక పని చేస్తే దాని విజయానికి, వైఫల్యానికి రెండింటికీ వాళ్ళే బాధ్యత వహించాలి. తప్పు జరగడం సహజమే. అదేమంత పెద్ద విషయం కాదు. అయితే చేసిన తప్పును ఒప్పుకోకుండా మరొకరి మీద నెట్టేయడమే పెద్ద తప్పు.

– శ్రీబాబూజీ



శిరిడీ చేరి కేవలం ఒక్కసారే బాబా దర్శనం చేసుకున్నారు నాయుడుగారు. సమయమంతా సాయిపథంలోనే గడిపారు. అందరితో పంచుకోలేని ఒక సమాధానమేదో దొరికింది ఆ పెద్దాయనకు. మహేష్ బావమరిది వచ్చి వెళుతుంటే అమ్మ, నాన్న తనతో వెళ్ళారు స్వగ్రామానికి. పని ఒత్తిడిలో నాలుగు నెలల తర్వాత సొంత ఊరు వెళ్ళిన మహేష్‌కు వాళ్ళు, వీళ్ళు చెపితేగానీ తెలియలేదు. ఈ మధ్య నాయుడుగారు ఏ తంతులు, పూజలు అటెండ్ అవ్వట్లేదని, ఎప్పుడైనా ప్రక్క ఊళ్ళో సాయిమందిరం దగ్గర కన్పిస్తున్నారని. అవకాశం దొరికినప్పుడల్లా గురువుగారిని దర్శించుకున్నాడు నాయుడుగారు. **విశ్వాసానికి తొలిమెట్టు 'ప్రేమ' అయితే.. "షరతులు లేని ప్రేమ ఎదురవడమే మానవ జీవితానికి మలిమెట్టు".** ఆనాటి నుంచి ఈనాటి వరకు తాతయ్యకు సాయే దైవం... బాబూజీయే గురువు. వాళ్ళిద్దరి మాటలే తాతయ్యకు సత్యం.. ధర్మం..

ఉబర్ డ్రైవర్ ముకుంద్ "సార్... ఇల్లొచ్చింది" అంటే గానీ ఆకాశ్‌కు అర్థం కాలేదు. సుమారు మూడుగంటల సమయంలో ఎంతమంది నాలో నేనే నవ్వుకోవడం, నా ప్రపంచంలో నేనుండటం చూసి ఏమనుకున్నారో అని. లగేజీ తీసుకుని ఇంట్లోకి వెళ్ళేసరికి తాతయ్య–నానమ్మ ఎదురుగా ఉండటం చూసి నోట మాట రాలేదు ఆకాశ్‌కి. చాలామంది బంధువులు, గురుబంధువులు కూడా ఉన్నారు. ఏమిటీ కోలాహలమంతా అంటే – "తాత వాళ్ళది 55వ పెళ్ళిరోజు. నీకు సర్‌ప్రైజ్‌గా ఉంటుందని చెప్పద్దన్నారు నాన్న" అంది అమ్మ. ఆశీస్సుల కోసం కాళ్ళు మ్రొక్కితే తాత అన్నారు **"బాబా–గురువు గారి ఆశీస్సులతో చల్లగా ఉండు నాన్నా"** అని. "సాయి ఆకాశ్" అన్న నానమ్మ పిలుపుతోనే **"సాయి అంటేనే కళ్యాణం – గురువును నమ్ముకుంటే జరిగేను లోక కళ్యాణం"** అని తనలో తానే నవ్వుకున్నాడు ఆకాశ్. కాదు.. కాదు.. "సాయి ఆకాశ్". బోల్డన్ని ప్రేమ కథలు.. గురువుగారి చెంత.. కథలు.. విజయగాథలు.. 'ఆనంద' బోధలు.. పంచుకుంటూ ఉందాం... కొంత కొంత...

**– కిమ్స్ హాస్పిటల్ నుండి కామేశ్వరరావు పులిచింతల**

**గురుబంధువులు తమ అనుభవాలు, అనుభూతులు, శీర్షికలు పంచుకునేందుకు ఈ క్రింది మాధ్యమాలను ఉపయోగించుకొమ్మని మనవి.**

**Mail : gurukrupa@saimail.com** **Mob. & Whatsapp : 83672 00045**

పూర్వ సంచికలకై : **gurukrupa.info**



సంపుటి : 27
సంచిక : 2



గురుకృప

శ్రీరామనవమి సంచిక
17 ఏప్రిల్ 2024



# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...



ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది. **– శ్రీబాబూజీ**

## లోపలి పేజీలలో



**పథగామి** 4
– గురుకృప

**కన్నీటి వారధి** 6
– గురుకృప

**ఉపవాసం** 8
– సూరినాగమ్మగారు

**మౌంటెన్ పాత్ లో నాన్నగారు** 9
– Ram Brown Crowell

14 **గురుదేవుల అనుగ్రహభాషణం**
– సాయిపథం

21 **గురుకృపాలహరి**
– గురుకృప

26 **కమ్మే మేఘం... తాకే పవనం..**
– కామేశ్వరరావు

నిర్వహణ : **గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు**

**GURUKRUPA**

Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



# పథగామి

## "గురుపూజ సమస్త దేవతాపూజ"

"గురుపూజ సమస్త దేవతాపూజ" అన్నారు పెద్దలు. మరి ఆ గురువు ఎవరు? ఆయన ఎలా ఉంటాడు? ఆయనకు ఎందుకు పూజ చేయాలి? ఆయనను పూజిస్తే దేవతలకు ఎందుకు సంతోషం? ఇలాంటి అమాయకపు ప్రశ్నలకు సమాధానంగా ఆ పెద్దవాళ్ళే...

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**
**గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః**

అని కర్తుడి ద్వారా సమాధానం కూడా ఇచ్చారు. పిపీలికాది బ్రహ్మాండము వరకు సమస్త సృష్టి గురుమయమే. అందుకే 'జగద్గురో నమస్తుభ్యం' అన్నారు. ఇందులో కేవలం జగద్గురువుకు నమస్కారం అనే కాక జగత్తే గురువు అన్న సందేశముంది. జగత్తులోని అణువణువులోనూ గురుదర్శనం చేయవచ్చు.(మీరందరూ నాలోని అణువులు. మీరందరూ నా నుండి విడివడ్డారు. మిమ్మల్నందరినీ నాలో కలుపుకోవాలనుకుంటున్నాను. – శ్రీసాయిబాబా)

"ఎప్పుడూ నవ్వుతూ ఉండాలి" అని, అలా మనసు వికసించాలని పువ్వులు సందేశమిస్తే, "జీవితం సంగీతమయం చేసుకో" అని భ్రమరగీతం చెబుతుంది. "ముందు మేలుకొని, ఆ తరువాత ఇతరులను మేల్కొలుపు" అని సూర్యకిరణాలు చెబుతాయి. చూడగలిగితే సృష్టిలో గురువు అంతటా అన్నిటా ఉండి ప్రతి సన్నివేశం, సంఘటన ద్వారా బోధిస్తున్నారు అన్నది అవగతమైతే "చూపు తాకిన చోట చొక్కముగా" తానే దర్శనమిస్తాడు.

గురువులేని విద్య గుడ్డివిద్య. ధర్మసంస్థాపన కోసమే అవతారమూర్తులై భూమికి దిగివచ్చిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు కూడా ఈ సత్యాన్ని అర్థం చేసుకొని గురుకులానికి వెళ్ళి అక్కడే గురువుతోబాటు ఉండి విద్యాభ్యాసం చేసారు. ఎందుకంటే వాళ్ళకు గురువు నేర్పినపాఠం ఒక్కటే. "పరహిత జీవనం". మరి ఆ రామ, కృష్ణులు గురువాక్యం తక్షణ కర్తవ్యం అన్నట్లుగా బాల్యం నుండే దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేస్తూ అవతార సమాప్తి చేసారు. "పరహిత జీవనం గడిపిన వారు పూజింపబడుదురు" అన్నట్లుగా వారు దేవతామూర్తులయ్యారు. ఆరాధింపబడుతున్నారు.





భావాల తంత్రులు,.... అన్నీ ఓడిపోయాయి.

బాబా చిత్రపటం కింద రాసి ఉన్నది సాయి చెప్పిన మాటో.. కథకులు రాసిన మాటో తెలియదు కానీ **"నేనుండగా భయమెందుకు"** అన్న మాట మాత్రం స్థిరంగా నిలిచిపోయింది, ఆ పెద్దాయన మనసులో. ఏం జరిగిందో తెలియదు కానీ వారం రోజులు ఇంట్లోనే ఉండిపోయిన నాయుడుగారు ఏదో ఒక సమయంలో బాబా, గురువుగార్ని చూడటం, మరల వచ్చి ఏదో వ్యాపకంలో ఉండిపోవడమే జరిగాయి. కొడుకుతో మాట్లాడుతున్నా, అప్పుడప్పుడు మనవడి గురించి తనకు తెలియకుండానే "బాబా ఉన్నారు ధైర్యంగా ఉండమని" చెప్పడం, "గురువుగారు వాడి బాధ్యత తీసుకున్నారని" గట్టిగా భరోసా ఇవ్వడం కొడుకు, కోడలుకు. భారంగానే గడిచినా ట్రీట్మెంటు తీసుకుంటున్న మనవడి గురించి బాధ పడుతూనే ఆరు నెలలు గడిచిపోయాయి. ఆ రోజు పెద్ద డాక్టరు చెప్పారట – విషమిస్తుందనుకున్న పిల్లాడి ఆరోగ్యం చాలా తక్కువ సమయంలోనే పూర్తిగా నయమయిందని, చాలా అరుదుగా మాత్రమే ఇలా జరుగుతుందని, కోడలు ఫోన్ చేసింది. పెద్దావిడ మురిసిపోయింది – ఏవేవో అర్థంగాని దండాలన్నీ పెట్టుకుంది. నాయుడుగారిలో మాత్రం ఏదో ఒక తెలియని ప్రశాంతత. ఎప్పుడూ లేనంత నిశ్చింత. ఎవ్వరికీ చెప్పలేని భద్రత. "మౌనం ఎడతెగని సంభాషణ" అని ఎవరో పెద్దలన్నట్లు ఎందుకో గానీ తక్కువగా మాట్లాడడం ఇష్టపడుతున్నాడు ఆ పెద్దాయన ఈ మధ్య. ఊరు నుంచి తెలిసిన స్నేహితుడు కార్లో వస్తుంటే మహేష్ కూడా నాన్న, అమ్మలను వాళ్ళతో రమ్మని రిక్వెస్ట్ చేసాడు. కళ్ళన్నీ మనవడినే వెతుకుతూ, మాటలన్నీ మనవడితోనే అవడంతో కొడుకు, కోడల్ని సరిగా చూడనే లేదు ఆ ప్రౌఢ దంపతులు. సాయంత్రం ఏడింటి కల్లా భోజనం చేసేసే ఆ పెద్దవాళ్ళకు రాత్రి 11గం॥లైనా ఆకలనిపించలేదు. పడుకునే సరికే పన్నెండయ్యింది. పక్క బెడ్రూమ్‌లోనే పడుకున్న నాన్న దగ్గరి నుంచి పిలుపు రావడం చూసి మహేష్ ఏమయిందో అని వెళ్ళే సరికి నాయుడుగారు లేచి కూర్చొని ఉన్నారు. "ఏరా! రేపు మనమంతా శిరిడీ వెళ్దామా?" నాన్నా! ఆఫీసులో అనేలోపే సెలవు దొరక్కపోతే "నాకు బాగలేదని చెప్పు" అని ఒక్క మాట చెప్పి పడుకుండి పోయారు పెద్దాయన. ఇక 'సరే' అనక వేరే దారిలేదు. గమనిస్తూనే ఉన్నాడు మహేష్. ఏదో చాలా ఆర్తిగా చెప్పుకుని వచ్చాడు నాయుడుగారు (నాన్న) – బాబా, గురువుగారికి.



మాట కాదనలేక పెళ్ళి మాత్రం సణుగుతూనే సాంప్రదాయకంగా చేసుకున్నాడు మహేష్. వాళ్ళ అమ్మ 'సరిత'ది దగ్గర్లోనే మరో పల్లెటూరు. కడుపులో ఉన్న ఆరో నెలకే అమ్మమ్మ ఊరు వైద్య సౌకర్యానికి దూరమని తాతయ్య, నానమ్మే అమ్మని చూసుకున్నారు. మంచి రోజు, మంచి ఘడియల్లో మనవడు పుట్టాడని ఊరంతా డప్పు వేయించని చాటింపే అంటే సబబేమో! తాతయ్యకు తెలిసిన డాక్టరమ్మే కనుక పుట్టిన సమయాన్ని ఖచ్చితంగా నోట్ చేసుకున్నాడు. అక్కడితో ఆగకుండా కొన్ని రోజులు గడిచాక రామాలయం పంతులుగారిని తీసుకొని వేమూరులో పెద్ద సిద్ధాంతిగారి దగ్గర జాతకచక్రం వేయించాడు. ఇంద్రుడు, చంద్రుడు అంటాడు. ఇంతలోనే ఆరోగ్యపరంగా పెద్ద గండం చిన్న వయసులోనే ఉందంటాడు. నచ్చలేదు పెద్దాయనకు. తెలిసిన నాలుగు చోట్లకు వెళ్ళినా అదే సమాధానం. కొడుకు విషయంలో ఎప్పుడూ రాని ప్రశ్నలన్నీ వచ్చిపడుతున్నాయి మనవడి విషయంలో పెద్దాయనకు.

కాలానికి తెలీదు కదా పరిగెత్తుతూ వెళ్ళిపోకూడదని. ఆకాశ్‌కు ఐదుఏళ్ళు వచ్చేసరికి వాడి కిలకిల నవ్వుల్లో, అల్లరి పనుల్లో మునిగిపోయారంతా. అంతలోనే తరచుగా ఫీవర్ వస్తోందని తెలిసి, పరీక్షలు చేయిస్తే నాయుడుగారికి అర్థం కాని క్యాన్సర్ అని మాత్రం చెప్పారు. కోడలికి ఫోన్ చేస్తే మహేష్ సాయంత్రం బస్సుకు శిరిడీ వెళ్ళాడని, రేపు ప్రొద్దున్నే వచ్చేస్తాడని చెప్పింది. నాయుడుగారి మనసు అల్లకల్లోలమైన సముద్రమే అయ్యింది. కొడుకుతో మాట్లాడే ధైర్యం రాలేకపోయింది ఎంత ప్రయత్నించినా.

అంతగా లోకజ్ఞానం లేని పెద్దావిడ కూడా మనవడి గురించి బెంగపడుతూ పడుకుండి పోయింది. నాయుడుగారి మంచం ప్రక్కన మంచినీళ్ళు కూడా పెట్టలేదు ఆ రోజు. మంచినీళ్ళు తెచ్చుకుంటుంటే పూజా మందిరంలో వెలుగుతోన్న చిన్న కాంతిలో మహేష్ పూజించే బాబా- గురువుగార్ల చిత్రపటాలు కన్పించాయి. కొడుకు చెప్పే బాబా లీలలు, గురువు గారితో అనుభవాలు ఆ పెద్దావిడకు అంతులేని ఆశ్చర్యాలు. అంతగా కాలు తిరగని ఆవిడకు కష్ట సుఖాలు చెప్పుకునే అనుబంధ నిలయాలు. ఆ చిత్తరువులయితే నాయుడు గారింట్లో ఎప్పటి నుంచో ఉన్నాయి. ఆయన చిత్తంలోనే వారు లేరంతే! ఆ రోజు రాత్రి మనవడిపై 'ప్రేమ' ముందు - దశాబ్దాలుగా పేరుకుపోయిన తంతులు, ఛాందస





జగద్గురువని యావత్ ప్రపంచం ఆరాధిస్తున్న ఆదిశంకరులు కూడా గోవింద భగవత్పాదులనే గురువును ఆశ్రయించారు. ఆయనే శంకరులకు మార్గదర్శి, దారిదీపం. ఆ గురువు గొప్పతనాన్ని వివరిస్తూ ఆచార్యులు...

**"షడంగాది వేదో ముఖే శాస్త్రవిద్యా**
**కవిత్వాది గద్యం సుపద్యం కరోతి**
**మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే**
**తతః కిం తతః కిం తతః కిం తతః కిం"** అన్నారు.

అలాంటి గురువాక్యానికి కట్టుబడిన సనందనుడు పద్మపాదుడయ్యాడు. ఆయన శిష్యపరంపరలో ఒకడిగా నిలిచాడు. "సర్వజ్ఞత, సర్వవ్యాపకత, సర్వసమర్ధత" ఉన్నవాడే గురువని చెప్పబడింది. గురువు అనేక విషయాలను తెలిసి, అనుభవించిన మంచి విషయాలను ఆసక్తి గలవారికి బోధించి, తనను నమ్మిన శిష్యుని కోసం ఎలాంటి సహాయమైనా చేయగలవాడై ఉండాలని చెబుతారు. జగద్రక్షణ కోసం వశిష్ఠ మహర్షి రాముని రక్షకుడిగా తయారు చేసాడు. 'శ్రీరామరక్ష సర్వజగద్రక్ష' అని అంటారు కదా! తనను నమ్మిన త్రిశంకుడి కోసం మరొక స్వర్గాన్నే సృష్టి చేసిన గురువు విశ్వామిత్రుడు. విశ్వానికి గాయత్రీ మంత్రమును ఉపదేశించి విశ్వామిత్రుడయ్యాడు. మన పురాణాలలో ఇలాంటి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.

"గురువు గొప్పతనాన్ని తెలిపేది గురుపూర్ణిమ". అనంతమైన జ్ఞానమును ముందుగా తాను అందుకొని, సరళం చేసి తన శిష్యులకు అందించే 'నిత్యవిద్యార్థి' గురువు. ఇప్పటికీ టీచర్స్‌డే కార్యక్రమం జరుపుకుంటున్నామంటే అది గురువు గొప్పతనమే కదా! చాణక్యుడనే గురువును నమ్మిన చంద్రగుప్తుడు మౌర్య సామ్రాజ్యానికి అధినేత అయ్యాడు. విద్యారణ్య గురువును నమ్మిన కృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని ఏలి సాహితీ సమరాంగణ సార్వభౌముడు అయ్యాడు. 'నృపత్వదాభ్యాం నతలోక పంక్తేః' అన్నది అక్షర సత్యమే కదా. **'గు' కారో అంధకారస్య, 'రు' కారో తన్ని రోధకః'** అంటే గురువు చీకటి నుండి వెలుగుకి నడిపించే దీపం. వేమన కూడా తన పద్యాలలో గురువు గొప్పదనాన్ని ఇలా వివరించాడు.

**గురువు చిల్లగింజ కుంభ మీదేహంబు**
**ఆత్మ కలుషపంక మడుగుcబట్టc**
**దెలిసి నిలిచెనేని దివ్యామృతంబురా**
**విశ్వదాభిరామ వినురవేమ.**

గురువు జ్ఞానదాత. పూర్వకాలంలో చిల్లగింజ అనే ఒక గింజతో నీటిని శుభ్రపరచి తాగేవారు బురద క్రిందికి చేరి తేటనీరు పైకి తేలుతుంది. ఆ నీరు ఆరోగ్యానికి మంచిది. అలాగే ఈ శరీరమనే నీటికుండలోని చెడు ఆలోచనలు, అజ్ఞానమనే బురదను తొలగించి, జ్ఞానమనే తేటనీటిని మనకు అందించేవాడే **గురువు.** జీవితంలో గురుదర్శనం లభించడం సౌభాగ్యం. దానితోపాటు స్పర్శ, సంభాషణలు లభిస్తే అది గురు'కృప'. **"మనిషి దైవంగా పెరగడం బాబా మతం"** అంటూ, మనందరిలో ఉన్న దివ్యత్వాన్ని మేలుకొల్పుకునేలా చేస్తున్నారు మన గురుదేవులు శ్రీబాబూజీ.

**– గురుకృప**

## కన్నీటి వారధి

**(ఏకనాథకృత భావార్ద రామాయణం)**

రామాయణం మానవాళికి ముక్తిమౌక్తికాన్ని ప్రసాదించే అత్యద్భుత ఆధ్యాత్మిక గ్రంథరాజము. రామాయణగాథకు రాముడు కేంద్రబిందువు. రాముడి జీవితాన్ని ఎల్లవేళలా ఆత్మీయంగా స్పృశించే బంధువు 'కన్నీటి బిందువు'. శ్రీరాముడి సిరి అంతా ఆయన హృదయసింధువులోని కన్నీటి బిందువుల్లోనే దాగుందేమోననిపిస్తుంది. రాముడు అనుభవించినన్ని కష్టాలను ఇంకెవ్వరూ అనుభవించలేదేమో. కన్నీటిని ఆయన కన్నతల్లిలా లాలించి, ఆప్యాయంగా ప్రేమించాడు. రాముడి మాటల్లో, మనసులో, మోములో ఎక్కడా కూడా కష్టాలంటే అయిష్టత అగుపడదు. ఆయన బాధలతో మన బాధలను పోల్చి చూసుకున్నపుడు మనసుకు చెప్పలేని ఊరట కలుగుతుంది. నిజంగా రాముణ్ణి చేరాలంటే అతి దగ్గరి మార్గం కన్నీటి వారధిపై ఆనందంగా అడుగులు వేయడమే.

**"రమంతే యోగినః అస్మిన్ – ఇతి రామః"** రామపదానికి వ్యుత్పత్యర్థంగా చెబుతారు. అంటే దేనియందు యోగులు ఆనందిస్తూ ఉంటారో అది రామపదానికి అర్థం. యోగులు ఎప్పుడూ



హోస్టెస్ మాటలతో మరల విహంగంలోకి వచ్చాయి ఆకాశ్ ఆలోచనలు. ఎమర్జెన్సీ డోర్ అత్యవసర పరిస్థితుల్లో ఎలా తీయాలో ఆ అమ్మాయి చెపుతోంది కానీ తరచుగా వినేదేమో ఆరోజు తానున్న భావప్రవాహంలో రానేరాని 'ఎమర్జెన్సీ'– ఎదురొస్తే గురువుగారనే 'డోర్' ఉండనే ఉందని గుర్తొచ్చింది. తనలో తానే నవ్వుకున్నాడు. ప్రయాణ నిడివి చిన్నదే – అనుభూతులే పెద్దవి. మనసు దొంతరలు కదిలిస్తే ఆలోచనలు ఆనందాలవుతాయి, దుఃఖాలవుతాయి, అన్నీ మరిచిపోయి తనదే అయిన ప్రపంచంలో నిలబెడతాయి. "తాతయ్య – నానమ్మ" ఉండేది ప్రకాశం జిల్లాలో ఒక పల్లెటూళ్లో. ఎందుకోగానీ వాళ్ళిద్దరూ అంటే ఆకాశ్‌కు ఒక ఎమోషన్, మాటల్లో చెప్పలేని ఎటాచ్‌మెంట్.

గురువుగారు పిల్లలకు పెట్టే పేర్లను చూసిన వాళ్ళ నాన్న–గురువుగారు, వాళ్ళ గురువుగారు ఇద్దరూ గుర్తొచ్చేలా "సాయి ఆకాశ్" అని పేరు పెట్టాడు. వాళ్ళ నాన్నతో సహా అందరూ 'ఆకాశ్' అనే పిలిచేవారు. కానీ ఒక్క నానమ్మ మాత్రం 'సాయి ఆకాశ్' అనే పిలుస్తుంది. ఈనాటికి చదవడం కూడా రాని నానమ్మకి తెలిసినట్టు చుట్టూ ఉన్నవాళ్ళకి ఎందుకు తెలీదో ఆకాశ్‌కి ఎప్పుడూ సందేహమే. అనంతమైన 'సాయి'ని ఆకాశంతోనే పోల్చగలం కదా! నానమ్మ తలపులన్నీ తన మనవడిపై ప్రేమతోనే అయి ఉంటాయి, అందుకే పిలుపు కూడా 'సాయి' అన్న ప్రేమపలుకులయ్యాయి. తాత రామానాయుడుగారు దొడ్డ మనిషి. కల్లాకపట మెరుగడు. ఊళ్లో పంతులుగారన్నా, రామాలయమన్నా ఎనలేని ప్రీతి. పంతులుగారు చెప్పే పూజా, పునస్కారాలు, బిడ్డలు పుడితే జాతక చక్రాలు, సమస్యలొస్తే దగ్గర ఊళ్ళలోని సిద్ధాంతులతో 'ప్రశ్నలు', పరిష్కారాలు, గిరి గీసినట్లు తాతయ్య ఎప్పుడూ ఈ తంతులు దాటిపోలేదు. ఇక నాన్న వంతు, కుర్రవాడిగా తన స్నేహితులతో కలసి ఒకసారి శిరిడీ వెళ్ళి వచ్చాడు. ఇక అంతే! అక్కడ గురువుగారిని దర్శించుకోవడం, అప్పటి వరకు మహేష్ 'నాయుడు' అని పిలవబడే నాన్న 'మహేష్'కే పరిమితమవడం, కేవలం శ్రీసాయిబాబానే పూజిస్తుండడం జరిగిపోయాయని వాళ్ళమ్మ చెప్పేది ఆకాశ్‌కి. వాళ్ళ నాన్నకి 'సాయిబాబా' పిచ్చి పట్టిందని తాతయ్య ఎగతాళి చేసేవాళ్ళట. నాన్న ఎప్పుడయితే ఇక ఏ తంతుకి అటెండ్ అవ్వకుండా బాబానే దణ్ణం పెట్టుకోవడం మొదలుపెట్టాడో ఇక వాళ్ళిద్దరి మధ్య జగడాలకు లోటే లేదు. పోట్లాడుకుంటారు. మళ్ళీ నాల్గు రోజుల తర్వాత మాట్లాడుకుంటారు. **"కొత్తా దేముడు–సరికొత్త భక్తుడు"** అంటూ తాతయ్య వాగ్దాటి. అవును **"సాయి వంటి దైవంబు లేడోయి.. లేడోయి"** అంటూ నాన్న పోటీ. తాత



# కమ్మే మేఘం... తాకే పవనం..

## (కథ)

బెంగళూరు మహానగర ట్రాఫిక్‌నంతా దాటుకుంటూ మొత్తానికి ఎయిర్‌పోర్టు చేరుకున్నాడు ఆకాశ్. ఇరవై అయిదేళ్ళే అయినా మూడేళ్ళ క్రితం క్యాంపస్ ప్లేస్‌మెంట్లో వచ్చిన ఉద్యోగాన్ని కాదనలేక, బెంగళూరు మహాసముద్రాన్ని ఈదలేనని, అమ్మ చేతి వంట వదులుకోలేనని కించపడుతూనే మొత్తానికి ఇక్కడికి వచ్చేసాడు.

తన కోసమే చేసే ‘అమ్మ’ కమ్మని రుచులు, సత్సంగం పేరుతో బయట కూర్చొని యువ గురు బంధువులతో బాతాఖానీలు, ముచ్చట్లు, దోస్తానల్తో తిరిగే మాల్స్, మండీలు అన్నీ మిస్ అవుతున్నానని ఒకటే గోల ! వెబ్‌చెకిన్ చేసేసినా, ఉన్న లగేజిని కౌంటర్ లో ఇవ్వడానికి ‘క్యూ’ లైన్లో నిలబడ్డాడు. ఇంతలో తనముందున్న పెద్దాయన దూరంగా ఉన్న పెద్దావిడకు ఏదో సైగల్లో చెప్తున్నాడు, ‘రిలాక్స్ అవమని’ అనుకున్నాడు. ఇద్దరు పెద్ద వాళ్ళకు డెబ్భైఏళ్ళ పైమాటే. ఆకాశ్‌కు అందరితో చనువుగా మాట్లాడ్డం అలవాటు లేకపోయినా బ్యాగేజీ స్క్రీనింగ్ దగ్గర ఉన్న హిందీ సి.ఐ.ఎస్.ఎఫ్ అతను ‘తెలుగా’ అని అడిగి మరీ ఈ పెద్దవాళ్ళకు హెల్ప్ చేయమనడంతో మొబైళ్ళు, వాచీలు వేరు చేయాలని చెపుతూ వారిని గమనించాడు. ఎంతో ఓర్పుగా అన్నీ ఆ పెద్దాయన చేస్తున్నాడు, అంతా గమనిస్తోంది ఆ పెద్దావిడ. అంతా అయ్యాక, ఆవిడ దగ్గర ఉన్న బోర్డింగ్‌పాస్ భర్త చేతికిస్తూ “రామయ్యగారు” ఇది మీది – నేనటు వస్తున్నా అని చెప్పి స్క్రీనింగ్ వైపు వెళ్ళి పోయింది.

సుమారు ఇరవై నిమిషాల సమయం ఎలా గడిచిపోయిందో తెలీదు కానీ, తానడగని తాపీగా కూర్చొనే ఎమర్జెన్సీ విండో సీట్‌లోంచి, అన్నీ కన్పిస్తున్నా శూన్యంలోకి చూస్తున్నాడు ఆకాశ్. భర్తని ‘గారు’ అని పిలవడం తాను విన్నది నానమ్మ దగ్గరే! పాతకాలంలో ఊర్లో అందరూ ‘ఏవండీ’ అని పిలిచే వాళ్లని, కానీ నానమ్మ మాత్రం “నాయుడుగారు“ అనే పిలిచేదని అమ్మ చెప్పింది. చిన్నప్పుడు తాతయ్యతో తరచుగా నాన్న పడే గొడవలు, సర్ది చెప్పే అమ్మ, నానమ్మ.. ఇలా అన్నీ కళ్ళముందు కదులుతున్నాయి ఆకాశ్‌కి. సార్, సార్,... ప్లీజ్ పే ఆటెన్షన్ అంటూ తట్టి మరీ చెప్పిన ఎయిర్





జ్ఞానమందే ఆనందభావం పొందుతారు. కాబట్టి రామశబ్దానికి ‘జ్ఞానం’ అని అర్థం. ఒక్క జ్ఞానం మాత్రమే కన్నీళ్ళకు, కష్టాలకు ఆహ్వానం పలుకగలదు. అందువల్లనే కాబోలు రాముడు కష్టాలను భగవద్దత్తమైన కానుకగా స్వీకరించి, హృదయానికి ఆనందంగా హత్తుకోగలిగాడు. భానువంశంలో ప్రభువుగా జన్మించి, తండ్రికోర్కెపై వెలలేని పసిడి ఆభరణాలను ప్రక్కనుంచి, సత్వగుణాల సుధాసారాన్ని ఎదనిండా నింపుకొని సుగుణాభిరాముడై కుసుమకోమలి సీతాసాధ్వి తోడు రాగా, లక్ష్మణసమేతుడై కాననము వైపు కదులుతున్న శ్రీరాముడిని చూచి చెమ్మగిల్లని నయనద్వయము అయోధ్యలో లేదు అనడం అతిశయోక్తి కాదు.

ఇంద్రియాలను అదుపులో ఉంచుతూ, వాటిపై స్వారీ చేయగల సమర్థుని హృదయంలో ‘జ్ఞానం’ జన్మిస్తుంది. అందుకే ‘పది’ ఇంద్రియాలను సంయమనంతో నడపగలిగిన **దశరథుడు** జ్ఞానస్వరూపుడైన రాముడికి జన్మనివ్వగలిగాడు. **సీత** అంటే **‘నాగేటిచాలు’** అని అర్థం. పంటను రాబట్టాలంటే భూమిని నాగలితో దున్ని, విత్తనాలను నాటాలి. అలాగే హృదయక్షేత్రాన్ని కష్టాల నాగలితో దున్ని, కన్నీటి విత్తనాలను నాటినపుడే జ్ఞానమనే పంట రాబడి సాధ్యమవుతుంది. అలాంటి పని చేయడానికి సంసిద్ధురాలై ఉన్నందువల్లే ‘సీత’ రాముణ్ణి పొందగలిగింది. సీతాదేవి శ్రీరాముణ్ణి వివాహమాడటం వల్ల అష్టకష్టాలు అనుభవించవలసి వచ్చిందేమోనని చాలామందికి అనిపిస్తుంది. కానీ అడవినే అపరంజిమేడగా భావిస్తూ, అన్ని కష్టాలను ఆనందంగా అనుభవించడానికి సిద్ధపడినవ్యక్తి అవడం వల్లనే సీత రాముణ్ణి పొందగలిగింది. జ్ఞానసంపాదనకు ఒకే ఒక్క అర్హత బాధల్ని, భారాలను, సంతోషాలను, సుఖాన్ని భగవంతుడి వరాలుగా అనుభవించగలిగిన సంసిద్ధత.

‘రామాయణం’ కేవలం నాలుకతో చదువవలసిన కావ్యం కాదు. మనస్సుతో, మేధస్సుతో, సర్వేంద్రియాలతో స్పృశిస్తూ అనుభవించవలసిన కమ్మని అనుభూతి. అలా ఆ కావ్యాన్ని చదివి, అందులోని అర్థాన్ని, అంతరార్థాన్ని ఆస్వాదించి, శ్రీరామచంద్రుడిలాగా కష్టాలను, కన్నీళ్ళను ఎవరైతే సంతోషంగా కౌగిలించుకుంటారో, అలాంటి వ్యక్తుల జీవితాల్లో ఆనంద చంద్రోదయం తప్పదు. వాళ్ళవైపు కన్నీళ్ళు కన్నెత్తి చూడటానికి కూడా భయపడతాయి. వాళ్ళ జీవితాల్లో నిట్టూర్చిన చీకటి క్షణాలన్నీ పురివిప్పిన పున్నమి ఘడియలై నర్తిస్తాయి.

సద్గ్రంథం చదివాం. జీవిత కురుక్షేత్రంలో ఆ సద్గ్రంథం అనే జ్యోతిని చేతబట్టుకొని జీవన

రహదారి వెంట అడుగులు వేయాలి. ఆ గ్రంథం ద్వారా జీవిత సారాంశాన్ని అంతర్మథనంతో స్వంతం చేసుకొని, అనుగుణంగా వర్తిస్తూ జీవన సారాన్ని ఆస్వాదించే జిజ్ఞాసులం కావాలి. అట్టి ముముక్షత్వంలో **దివ్యత్వం, మానవత్వం** (ఆధ్యాత్మికత, మానవీయత) పరస్పరం పెనవేసుకొని జీవనంలో సహజంగా వ్యక్తం అవుతుంటాయి.. అంకురించే బీజంలో లక్షోపలక్షల బీజాలనిచ్చే (వట) వృక్షం దాగున్నా ఆ సమూహం కనపడదు కదా! ***– సేకరణ : గురుకృప***

## ఉపవాసం

వ్రాతపనిని ఆరంభించిన కొత్తలోనే మరొకటి జరిగింది. నేనప్పటికి ఏకాదశి ఉపవాసాలుండేదాన్ని. కార్తీక సోమవారాలూ, శివరాత్రి ఇత్యాదులున్నూ. పరీక్షగా రెండుమూడుసార్లు ఉపవాసం నాడే ఏవో కాపీ చేయవలసిన తెలుగు కాగితాలూ, ప్రూఫులు భగవాన్ చేతికి వచ్చేవి. భగవాన్ నాకీయక తామే చూస్తుంటే రాజగోపాల్ నాగమ్మ కివ్వరాదా అనేవాడు. “ఏమోనయ్యా, ఆమె ఉపవాసం కాబోలు. మనం పని చెప్పడం ఎందుకని నేనే చూస్తున్నాను” అనేవారు భగవాన్. నేనప్పుడు లేచి వెళ్ళి ఫరవాలేదు, చూస్తానంటే అతి బలవంతం మీదగాని ఇచ్చేవారు గాదు. ఒకటి రెండుసార్లిది జరగడం చూచి ఎచ్చమ్మ మేనకోడలు చెల్లమ్మ ఉపవాస విరమణకు జరిగిన సంభవం జ్ఞప్తికి తెచ్చుకొని **భగవాన్ సన్నిధి సేవ కంటే అధికం కాదని, ఉపవాసాలు** విరమించాను.

చెల్లమ్మకు దొరికిన శ్లోకం దానికి భగవాన్ వ్రాసిన తాత్పర్యం దిగువున వ్రాస్తాను.

**“సజ్జనసంగే సంప్రాప్తే సమస్తనియమైరలం! తాలవృంతేన కిం కార్యం! లబ్ధే మలయ మారుతే!”**

**తా॥ సజ్జన సాంగత్యం లభించిన వెనుక నియమములతో పనిలేదు. చల్లనిగాలి వీస్తుంటే విసనకర్రతో పనియేమి?**

కుంజుస్వామికూడా ఇట్లాగే ఉపవాసాలుంటూ ఉంటే భగవాన్ వారికీ, ఏ పనీ చెప్పేవారు కాదట. పాపం వాళ్ళు ఉపవాసంతో నీరసించి ఉంటే పని చెప్పటం ఎట్లా? అని ఎంతో దయతో సెలవిచ్చేవారట భగవాన్. “చాలు చాలును గురుసేవకన్నా ఉపవాసం అధికమా ఏమి” అని, కుంజుస్వామి ఉపవాసాలు విరమించారట. ఒకప్పుడొక భక్తుడు ఉపవాసం యొక్క అర్థం ఏమిటి? అని భగవానుని ప్రశ్నించాడు. భగవాన్ సావధానులై **“ఇంద్రియములు తమ చేష్టలన్నిటినీ వదిలితే మనస్సు ఏకాగ్రం అవుతుంది. ఏకాగ్రమైన ఆ మనస్సును వస్తువునందు నిలుపుటయే ఉపవాసం”**



పరమ కారుణ్యరూపులైన ఆ పరమాత్మ స్వరూపులు, ఎంచుకుని మరీ మన చెంతకు వారే వస్తారు, లేదా పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కొన్నట్లు వారి చెంతకు లాక్కుంటారు. మనం చేయవలసిందల్లా వారు చెప్పిన మాటను విడువక, వారు చూపిన బాటను వదలక అత్యంత జాగరూకులమై, వర్షించే వారి అనుగ్రహ జల్లులకు అహపు గొడుగులను అడ్డుగా పెట్టుకోకుండా, వారి పదముద్రల వెంట పయనించడమే. పదముద్రలంటే గుర్తొచ్చాయి...

పూజ్య గురుదేవులు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ 20 జనవరి 2000 సం॥ రాజమహేంద్రవరం గోదావరీ నదీ తీరాన ఉన్న బాబా మందిరానికి వెళ్ళి బాబా ఆరతిని స్వీకరించి జంట పడవల ఒరవడిలో పాపికొండల మీదుగా భద్రాచలం వెళ్ళడం, వారితో పాటు కొందరు గురుబంధువులు కూడా ప్రయాణించడం. తల్లి గోదారి ఆ పరమపావనుని రాకతో పరవశించడం మరచిపోలేని మధురానుభూతి. చిక్కటి చీకటిలో, పాపికొండల పాపిటలో ధవళకాంతులతో మెరిసిన ఆ సద్గురు చంద్రుని రాక ఒకే సమయాన దివిలో, భువిలో ఇద్దరు చంద్రులను చూసిన అనుభూతిని మిగిల్చిందని, మా అమ్మ అనసూయమ్మగారితో కలిసి వారిని చూసిన క్షణాలు ఆ సీతారాములను చూసిన తృప్తినిచ్చిందని, వారి అనురాగకృతి ‘శృతి’ ఈనాటికి చిన్నారిగా వారి కన్నుల్లోనే ఉందని గురుబంధువుల ప్రేమైక తలపులు. ఆనాటి రాత్రి చల్లని వాతావరణంలో గోదావరీ తీరాన వెలిగిన నెగడి సాయి ధునిని గుర్తుకు తెస్తే, వారి మాటల, మమతల మాధుర్యంలో ప్రేమ పరవళ్ళు తొక్కిందని, సుజ్ఞాన ప్రవాహం అందరినీ శ్రీసాయి ప్రేమ సాగరానికి చేర్చిందని చెప్పగా విన్నాను. ఆనంద స్వరూపం అవనికి వేంచేస్తే సాగిలపడి శరణనక మనం చేయవలసింది ఏముంది? **మా గురుదేవుల రూపం అట్టిదే! పరమపావనమైన ఆ రూపం పతితోద్ధరణ స్వరూపం, పరమోత్కృష్టమైన ఆ పదద్వయం నడిచిన చోటు పాపపంకిలాలను పరిహరించే పావన తీర్థం, పరమానందమైన ఆ పరమాత్ముని నామం “శ్రీబాబూజీ” బాహ్యాంతరాల అణువణువును శుద్ధి గావించి, తరింపచేసే ఉపదేశమవసరంలేని మంత్రం**.. గురువు దొరకడం అతి దుర్లభం.. గురువును పొందడం ఎన్నో జన్మల ఫలం.. గురుచరణ సంసేవనం కలగడం ఊహకు అందని బహుమానం.. ఉపయోగపెట్టుకుందాం .. అణువణువూ ఆ రూపాన్నే నిలుపుకుందాం.. మళ్ళీ మన ‘కంచి’ కథలో, సద్గురుగాథలో కలుద్దాం..

**– గురుకృప**



స్థపతిని ఆశీర్వదించడమూ జరిగాయి. ఆలయ శిల్పకళా చాతుర్యంలో రామదాసు దంపతులను చిత్రించడం నుండి చతుర్భుజ గోపాలుని, వాల్మీకిని, సుదర్శనచక్రాన్ని ఇలా ప్రతీ అంగుళాన్ని తీర్చిదిద్దిన వైనం చేర, చోళ, పాండ్య, నాయక రాజుల కళావైభవానికి ఏమాత్రం తీసిపోలేదని మెచ్చుకుని ఆశీర్వదించారు స్వామి – గణపతి స్థపతిని. ఇప్పటివరకు మనం చూసిన చరిత్రలోనే స్వామివారికి శిల్పకళా శాస్త్రంలో ఉన్న అవగాహన ఎన్నో సార్లు గమనించాము. సత్యద్రష్టలై అవతార వరిష్ఠులైన జగద్గురు చంద్రులను ఆశ్రయించుకుని శరణంటే చాలు – దైవదత్తమైన కళను తరతరాలకు అందించే అవకాశం కరతలామలకమవుతుంది. వన్నెకెక్కుతుంది, శిలలు సజీవమూర్తులై, దైవాలై సకలజనుల పూజలందుకుంటాయి. అదే జరిగింది గణపతి స్థపతి విషయంలో. **'విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతాం'** అని హితోపదేశం. "విద్య వలన వినయం కలుగుతుంది. ఆ వినయం పాత్రతని అంటే అర్హతను కలుగ చేస్తుంది" అంటాడు నారాయణ పండితుడు. వినయము లేని విద్య రాజిల్లదు, దైవదత్తంగా లభించిన 'శిల్ప' విద్యను – పరమాచార్యుల వంటి మహాత్ముల పట్ల వినయ సంపదతో ఇదిగో ఈనాటికీ, రాబోయే తరతరాలకు పూజలందుకునే సీతారామలక్ష్మణ రూపాలకు మందిరాన్ని, ఈ జాతికి కల్యాణకాంతులను వెదజల్లే మండపాన్ని నిర్మించడంతో సుకీర్తి పుటలకెక్కారు గణపతి స్థపతి.

రామాయణం గూర్చి చారిత్రక అంశాలు, పురాణేతిహాసాల ప్రాభవం గురించి ఎన్నోగ్రంథాలు ఉటంకించాయి. ఆ అంశాలను మరల ఇక్కడ ప్రస్తావించుకోవడం లేదు. మహాత్ముల బాట మానవజాతిని ఆనందపథంలో పయనింపచేసేది. చరమలక్ష్యమైన అత్యంతిక దుఃఖ నివృత్తి, పరమానందప్రాప్తిని ప్రతి జీవికి చేరువ చేసేందుకే వారి ప్రతీ అడుగూ సాగిందనడంలో ఎట్టి సందేహము అవసరం లేదు. వేల కిలోమీటర్లు పాదచారియై నడిచివచ్చి శ్రీరామ మందిర సంప్రోక్షణ చేయవలసిన శ్రమ తీసుకోవలసిన అవసరమున్నదా! తప్పక అవసరమున్నది. "రమయతి ఇతి రామః" అని పెద్దల మాట. రాముని పేరు మనసుకు 'ఆనంద'మును కల్గించునది. ఆ తలపు ఆనందమనోల్లతలను పూయించునది. భగవంతుడు ఆనంద స్వరూపుడు. నిన్ను ధ్యానించుట ఎట్లా సాయి! అన్న దానికి "ఆనంద స్వరూపునిగా – అది సాధ్యపడకపోతే నా ఈ రూపాన్ని ధ్యానించ"మన్నారు శ్రీసాయిబాబా. ఆ ఆనందమే అవనికి మానవ రూపం దాల్చి వచ్చిన ప్రతీసారి మహాత్ములు వెంటబడి మరీ మన మనో మందిరాల్లో ఆ రూపాలను ప్రతిష్ఠించ సంకల్పిస్తారు.





యొక్క నిజమైన అర్థం. అంటే **తనయందు తానుగా నిలుచుటయే ఉపవాసం.** వాసం అంటే నివసించుట, ఎక్కడ వసిస్తాడూ? తన యందు తానే వసిస్తాడు.

"సంకల్పములే మనసుకు ఆహారం. అవి వర్జించుటయే ఉపవాసం. సంకల్పములు లేకుంటే మనస్సనేది లేనే లేదు. ఇక ఉండేది తానేగదా? ఈ మానసికోపవాసం చేసే వారికి బాహ్యోపవాసములతో పని లేదు" అని సెలవిచ్చారు భగవాన్.

"మరి ఉపవాసం ఉండి, యజ్ఞాలూ, యాగాలూ, అభిషేకాలు, పూజలు మొదలైనవి చేయాలంటారే అదేమీ?" అన్నారా భక్తులు. "అది రెండవ పక్షం". పైన చెప్పినట్లు మానసికోపవాసం చేయలేనివారికి చిత్తశుద్ధికిగాను కొందరు ఆ **సత్కార్యాచరణ** విధించారు. అదీ చేయలేనివారికి, భజన సంకీర్తనాదులున్నూ చెప్పారు. అన్నీ మంచికే గదా! అని సెలవిచ్చారు భగవాన్.

**– సూరినాగమ్మగారు, శ్రీరమణాశ్రమ స్మృతుల నుండి**

## మౌంటెన్ పాత్ లో నాన్నగారు

భగవాన్ శ్రీరమణ మహర్షి ద్వారా స్ఫూర్తినొందిన ఆధునిక మహాత్ములు శ్రీసాయినాథుని శరత్ బాబూజీ వారి జీవితము మరియు సత్సంగాలు. దక్షిణ భారతదేశంలో ప్రభవించిన మహాత్ములు మరియు సద్గురువు అయిన శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ, నవంబరు 2010సం॥ 13వ తేదీన 56 సంవత్సరాల పిన్న వయసులో మహాసమాధి చెందారు.

అందరిచే ఆప్యాయంగా బాబూజీ అని పిలవబడే ఆయన, శ్రీశిరిడీ సాయిబాబాను సద్గురువుగా ఆరాధించి, ఆయన అనన్య భక్తునిగా ఎంతో ఖ్యాతి గడించారు. శ్రీసాయిబాబా పట్ల ఆయన భక్తి ప్రేమలు ఎంత మహోన్నతంగా మరియు పరిపూర్ణంగా వ్యక్తమయ్యాయంటే, ఆయన పొందిన ఆత్మ సాక్షాత్కారపు దివ్యతేజస్సుతో, దేశ విదేశాల్లోని వేలాదిమంది భారతీయ భక్తులకే కాకుండా, కొద్దిమంది పాశ్చాత్య భక్తులకు కూడ ఆయన సద్గురువుగా ప్రకటమయ్యారు. అటువంటి పాశ్చాత్య భక్తులలో నేను కూడా ఒకడిని కావడం నా అదృష్టము. **నిర్మలమైన మరియు అనన్యమైన భక్తిని, తమ పరిపూర్ణత్వపు భావనవైపు మళ్ళించి, మానవుని ఆధ్యాత్మిక సామర్థ్యాన్ని సంపూర్ణంగా వినియోగించి, తద్వారా ఆ పరిపూర్ణత్వ స్థితిని సాధించవచ్చు అనే దానికి ఆధునిక భారతదేశంలో**

శ్రీబాబూజీ జీవితం అద్వితీయమైన ఉదాహరణ. గురువుగారి విషయంలో, ఆ పరిపూర్ణత్వ భావానికి స్పష్టమైన రూపం శిరిడీ సాయిబాబా (1918 మహాసమాధి) జీవితం మరియు ఆయన బోధనలలో దొరికింది. అయితే సాధారణంగా ఎక్కువ మందికి తెలియని విషయం ఏమిటంటే, శ్రీభగవాన్ పట్ల గురువుగారికి గల గాఢమైన మరియు అచంచలమైన ప్రేమ. శ్రీభగవాన్ జీవితచరిత్ర గ్రంథాన్ని (బి.వి. నరసింహస్వామి రచించిన ఆత్మసాక్షాత్కారం) శ్రీబాబూజీ గురువుగారు మరియు ప్రముఖ సాయిభక్తులైన శ్రీఎక్కిరాల భరద్వాజగారు వారికి ఇచ్చారు.

ఆ రోజుల్లో, గురువుగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరుజిల్లాలోని కోట అనే గ్రామంలో నివసించేవారు. అక్కడే వాళ్ళ నాన్నగారు స్థానిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసేవారు. సహజమైన తెలివితేటలు, ఆలోచన, మనస్సు కలిగియుండిన గురువుగారు చిన్నతనం నుండే ఎంతో ఆధ్యాత్మికత పరిణతి కనబరచేవారు. అప్పటికే జీవితం పట్ల అసంతృప్తి, అశాంతితో, ఆయన ప్రతి విషయాన్నీ ప్రశ్నించడం, హిందూమత గ్రంథాలు, తత్త్వ శాస్త్రాలు, బౌద్ధమతంలోని సూత్ర సాహిత్యాన్ని మరియు సంస్కృతంలో అద్వైత వేదాంత సూక్ష్మాలను విస్తృతంగా అధ్యయనం చేశారు. అయితే ఆ శాస్త్రాలలో చెప్పబడిన విధంగా ఆ ఫలాన్ని (మోక్షఫలము), మానవ జీవితంలో నిజంగా సాధించవచ్చు అనేదానికి ఋజువు, ఆత్మసాక్షాత్కారానికి ఒక స్పష్టమైన ఉదాహరణ కావాలని కోరుకునేవారు. అలా సత్యం కోసం తన జీవితాన్ని సైతం సమర్పించటానికి సిద్ధంగా ఉన్న అరుదైన ఉన్నతస్థాయి సాధకులు గురువుగారు. ముక్తి పట్ల ఆయన తపన (ముముక్షత్వం) ఎంతో తీవ్రంగా ఉండేది. అటువంటి వారిని శాస్త్రాలు మందుగుండు పొడిగా అభివర్ణించాయి, ఎందుకంటే చిన్న నిప్పురవ్వ తగిలినా అది తీవ్రమైన జ్వాలగా మండటానికి సిద్ధంగా ఉంటుంది. (అటువంటి వారిలో చిన్న ప్రేరణ కలిగినా వారు ఎంతో గొప్ప మహాత్ములుగా ప్రకటం కావటానికి సిద్ధంగా ఉంటారు). శ్రీబి.వి.నరసింహస్వామిగారు రచించిన భగవాన్ శ్రీరమణుల జీవితచరిత్ర గురువుగారిలో ఆ జ్వాలను రగిలించింది. అలా భగవాన్ జీవితచరిత్ర చదివిన తరువాత గురువుగారి అన్వేషణ మరింత వాస్తవంగా, స్పష్టతను సంతరించుకుంది. గురువుగారు ఒక సందర్భంలో ఇలా గుర్తు చేసుకున్నారు. “అప్పటి వరకు నేను మహాత్ముల జీవితచరిత్రలను అస్సలు చదవలేదు. కేవలం తత్త్వశాస్త్రం, రకరకాల శాస్త్రాలు, వేదాలు, వేదాంతం మాత్రమే చదివేవాడిని, అటువంటి సమయంలో నాకు మా



కొనసాగించమని సూచించడం, అది రుచించని వారు శైవ, వైష్ణవ బేధాన్ని తీసుకురావడం, చివరకు స్వామి సూచన ప్రకారమే ఈనాడు మనం చూస్తున్న ఆలయ నిర్మాణం జరగడం. ఇలా ఎంతో వైభవంగా ఆలయ పునర్నిర్మాణం జరిగింది. మాటలు చెప్పే మహాత్ముడు కాదు స్వామివారు, వారి దార్శనికత, స్పష్టతలకు వారి తపోబలం, ఆశయం తోడుగా ప్రతి సంఘటనా రూపుదిద్దుకుంది. రామాలయ నిర్మాణానికి భక్త హనుమలా గణపతిస్థపతి నిలబడ్డారు. ఆంధ్రరాష్ట్రం శ్రీగణపతి స్థపతిని రాష్ట్ర ప్రధాన శిల్పాచార్యులుగా పొందడంలో స్వామివారి అనుగ్రహాశీస్సుల పర్వమే మెండు. నేడు మనకు దర్శనమిచ్చే ఎక్కువ ఆలయాలకు గణపతిస్థపతిగారి శిల్పకళా నైపుణ్యమే కారణం. భారతావనిలో బదరీనాథ్ ఆలయంతో పాటు నాగార్జునసాగర్ నిర్మాణక్రమంలో ముంపుకు గురి అయ్యే అవకాశమున్న సుమారు ఏభై ఆలయాలను ఎత్తైన ప్రాంతాలకు ఉన్నది ఉన్నట్లు మార్చిన ఘనత వారిదే. వీరు పరమాచార్య స్వామివారికి కూర్చు భక్తుడు. స్వామివారిని అడిగిగానీ ఏ ముఖ్యమైన కార్యానికి తలపెట్టేవారు కాదు గణపతి.

భారతప్రభుత్వం శ్రీ ఎస్.ఎమ్. గణపతి స్థపతిని పద్మశ్రీ పురస్కారంతో గౌరవించుకుని అవార్డుకు వన్నెను తెచ్చుకుంది. ఐదు సంవత్సరాల ఎడతెగని కృషి, ఎందరో శిల్పుల, కార్మికుల, అధికార, అనధికారుల శ్రమ మార్చి 15వతేదీ, 1968 వ సం॥10.27ని॥లకు భద్రాచల రామమందిర పునః ప్రతిష్టగా చరిత్ర పుటలకెక్కింది. ఆనాడు స్వామివారితో పాటు శ్రీజయేంద్ర సరస్వతి స్వామివారు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామివారు, శ్రీమాన్ సదగోప రామానుజ జీయర్ స్వామివారు సంప్రోక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. నాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, దేవాదాయశాఖామంత్రి రామలింగరాజు ఈ దుస్తర కార్యాన్ని వారి సూచనలతో, సలహాలతో నెరవేర్చడమే కాక తమ రాకతో, భక్తిప్రపత్తులతో, అందరినీ కార్యోన్ముఖులను చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు స్వామివారికి. 17వ శతాబ్దంలో నిర్మితమైన ఆలయం కొత్త రూపు తీసుకోవడంతో పాటు నేడు మనం చూసే సీతారామ కళ్యాణ వేడుకకు ప్రాంగణమయ్యే (వేదికయ్యే) మంటపాన్ని కూడా గణపతి స్థపతిగారే నిర్మించారు. జానపద కోలాటము నుండి చిలుకలు, భరతనాట్య భంగిమలు, గజరాజుల శోభతో అలరారే ఆ కల్యాణమంటప వేదికను పరమాచార్య స్వామివారు దర్శించిన క్షణాల్లో అణువణువును స్వామివారికి గణపతి స్థపతి వివరించి చెప్పడమూ, ప్రఫుల్ల పద్మాసనాంకితులైన స్వామివారు మారేడు మాలతో గణపతిని



1967వ సం॥ పూజ్య స్వామివారు గుంటూరు మీదుగా అమరావతి చేరుకొని కృష్ణా నదిలో గ్రహణ స్నానమాచరించి అమరేశ్వరుని దర్శించుకున్నారు. అక్కడి నుండి మంగళగిరిలోని పానకాల నరసింహస్వామి వారిని దర్శించుకుని విజయవాడ వేంచేశారు. స్వామివారి అరవై వసంతాల పీఠారోహణ ఉత్సవాన్ని పురస్కరించుకుని భక్తజనులు పీఠమునకు సమర్పించిన అరవైవేల రూపాయలను ప్రయాగలోని త్రివేణీ సంగమ సమీపంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భక్తి పూర్వకంగా అందించిన స్థల ప్రాంగణంలో ఆదిశంకర మంటపాన్ని, గీతోపదేశ విగ్రహన్ని ప్రతిష్ఠించడానికై వెచ్చించమని ఆదేశించారు స్వామి. స్వామివారు కనకదుర్గమ్మను కూడా దర్శించి పూజాదికాలు జరిపారు. అక్కడి నుండి స్వామివారు ఏలూరు, అమలాపురం, కాకినాడ ప్రాంతాలను కూడా తమ పవిత్ర చరణ స్పర్శతో పునీతం చేసారు. ఆ సంవత్సరం చాతుర్మాస్య వ్రతం రాజమహేంద్రవరంలో జరిగింది. ఆ సమయంలోనే ఆరవ ఆగమ శిల్ప సదస్సు కూడా నిర్వహించబడింది. 1967 అక్టోబర్ లోనూ, మరల 1968 జనవరిలోనూ మచిలీపట్నంలోని కొడంగపేట శంకరమఠంలో స్వామి విడిదిచేశారు. నవరాత్రి ఉత్సవాలు గుడివాడలో జరిగాయి. 1968 ఫిబ్రవరి ప్రత్యేక విమానంలో స్వామివారి కోసం మహామఖం తీర్థాన్ని కుంభకోణం నుండి తీసుకురావడం జరిగింది. మోకాలు లోతులో కృష్ణానదీ తీరంలో స్వామివారు స్నానమాచరిస్తున్న సమయాన పవిత్ర జలాలతో స్వామివారిని అభిషేకించారు అంతేవాసులు.

1968వ సం॥ మార్చి నెలలో ఒక మహత్తర కార్యానికి భద్రాచలం వేదికయ్యింది. కొన్ని వసంతాలుగా భద్రాద్రి రాముని ఆలయ పునరుద్ధరణకై రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగము, భక్తజనులు వేయికళ్ళతో ఎదురు చూస్తున్నారు. సృష్టిలో జరిగే ప్రతీ కార్యాన్ని ఒక క్రమంలో కూర్చుకుంటే గానీ భగవంతుని ఉనికిని స్పష్టంగా దర్శించడం సాధ్యం కాదు. చారిత్రకంగానూ, ఆధ్యాత్మికంగానూ జరిగే ఎన్నో సంఘటనలకు దైవం ముందుగానే కాలనిర్ణయంతో పాటు, ఆయా వ్యక్తులను కూడా ఏర్పాటు చేస్తాడు. శ్రీసీతారామ – లక్ష్మణుల ఆలయాన్ని పునర్నిర్మించే సమయంలో ప్రస్తుత, ఆనాటి గర్భాలయాన్ని కూడా పెద్దదిగా చేయాలని తలచారు కొందరు పెద్దలు. అనన్య రామభక్తుడు రామదాసు నిర్మించిన ఆ పవిత్ర ఆలయ ప్రాంగణ కొలతలను మార్చడం సబబు కాదని కొందరి ఆలోచన. నాటి ముఖ్యమంత్రి, దేవాదాయశాఖామాత్యులతో సహా అందరూ ధర్మ సందేహంలో పడ్డారు. ఆ సందేహ నివృత్తికై పరమాచార్య స్వామివారిని సంప్రదించడం, వారు పాత ఆలయ కొలతలనే





గురువుగారితో (భరద్వాజ మాష్టర్) పరిచయం ఏర్పడింది. ఆ తరువాత మానవ జీవితంలో ముక్తిని సాధించడం సాధ్యమేనా అనే చర్చలు మా ఇద్దరి మధ్య మొదలయినప్పుడు, ఆయన 'అవును, అది మానవునికి సాధ్యమే' అని తెలియచేసి, ఆత్మసాక్షాత్కారం అనే గ్రంథాన్ని నాకు ఇచ్చారు. ఆ గ్రంథాన్ని నేను చదివిన తర్వాత, ఒక మానవునిగా ముక్తిని (పరిపూర్ణత్వం) పొందడం సాధ్యమేనని శ్రీభగవాన్ ద్వారా నాకు తెలిసింది. నా దృష్టిలో రమణులు అన్నింటికీ అతీతంగా ఉంటూ, తమలో (ఆత్మ–నేను) నుండే ఆయన పరిష్కారం కనుగొన్నారు". ఈ సంఘటన గురువుగారి తీవ్రమైన సాధనకు నాందిగా నిలిచింది. ఆయన చిన్నపిల్లవాడిగా ఉన్నప్పటినుండి శ్రీసాయిబాబా పట్ల ఆయనకు ఒక అనిర్వచనీయమైన ఆకర్షణ ఉండేది. ఇప్పుడు శ్రీభగవాన్ జీవితం ద్వారా ప్రేరణ పొంది, ఆ తరువాత మూడేళ్ళపాటు తమకున్న పరిమితమైన ఆర్థిక వనరులు అనుమతించిన మేరకు తిరువణ్ణామలైని తరచూ సందర్శించి, ఎక్కువ కాలం అక్కడే ఉండేవారు. ఆయన అరుణాచల కొండ మీద నివసించేవారు, లేదంటే గిరివాలం మార్గంలో రోడ్డు ప్రక్కన గాని లేక మండపాలలో నిద్రించేవారే కానీ ఆయన ఎప్పుడూ వసతి గృహాలలో ఉండేవారు కాదు. శ్రీరమణాశ్రమములో నారాయణసేవలో భాగంగా పంచే సాంబారన్నాన్ని ఒక భిక్షగాడిగా స్వీకరించి దానిపైనే ఆధారపడి జీవించారు. ఏకాంతంగా ఉన్నప్పుడు కేవలం మరమరాలు తిని కడుపు నింపుకొనేవారు. అంతే తప్పించి ఎప్పుడూ హోటలులో తినేవారుకాదు. ఎవరితో సంబంధం లేకుండా, ఒంటరిగా గడుపుతూ, అవసరమైనప్పుడు మాత్రమే మాట్లాడుతూ ఉండేవారు. తీవ్రమైన తపస్సు ఆయనకు సహజసిద్ధమై, శ్రీకృష్ణభిక్షు వంటి పాతతరం శ్రీరమణ భక్తుల దృష్టిలో పడ్డారు. వారితో సన్నిహితంగా ఉంటూ, అప్పుడప్పుడు వారిని కలుస్తుండేవారు. అలాగే ప్రముఖ తెలుగు రచయిత, భగవాన్ స్మృతులు సంకలనకర్త అయిన శ్రీగుడిపాటి వెంకటాచలం (1894–1979) గారితో ఒక్కోసారి రాత్రంతా చర్చించుకుంటూ గడిపేవారు. ఆయన నిజాయితీ మరియు ముక్కుసూటితనాన్ని గురువుగారు అభిమానించేవారు. ఆ కాలంలో, ఆయన ఆంతరంగిక అనుభవాలు ప్రగాఢమవుతుండేవి, ఆధ్యాత్మిక శక్తులు ప్రకటమౌతుండేవి. ఈ సమయంలో వారి ఆంతరంగిక అనుభవాలు ప్రగాఢమవుతూ, ఆధ్యాత్మిక శక్తులు పరిపక్వత నొందుతూ, అప్రయత్నంగానే వారిలో కొన్ని సిద్ధులు ప్రకటమవ్వడం మొదలైంది. అయితే ఇటువంటి సిద్ధులు, అకుంఠిత దీక్షతో సాగే

తమ లక్ష్యసాధనకు ప్రతిబంధకమని గ్రహించి, ప్రార్థన చేసి, విజయవంతంగా వాటిని త్యజించగలిగారు.

1974వ సంవత్సరంలో తమ ఇరవయ్యవ జన్మదినానికి ముందు, కలశపాక్కం దగ్గరలో (పూండీ గ్రామంలో) ఉంటున్న ప్రసిద్ధ మహాత్ములు (అజగరావస్థలో ఉన్న) శ్రీపూండీస్వామిని దర్శించి, ఒక నెలరోజులపాటు ఆయన సన్నిధిలో గడపడంతో గురువుగారి సాధనాకాలం పరిపూర్ణమైంది. వారు పూండీని వదిలిపెట్టే రోజున, పూర్ణావధూత శ్రీపూండీస్వామి సన్నిధిలో, గురువుగారికి ప్రగాఢమైన, మహోన్నతమైన అనుభవం కలిగింది. తరువాత రోజుల్లో ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, "శ్రీపూండీస్వామి మనస్సు ఎంత నిర్మలంగా ఉండేదంటే, అందులో శ్రీసాయిబాబా దర్శనము మరియు సన్నిధిని (సాక్షాత్కారాన్ని) ప్రత్యక్షంగా అనుభవించామని" వివరించారు. ఈ అనుభవం ఆయనను పరిపూర్ణులను చేసి, తమ జీవితపర్యంతం శ్రీసాయి ప్రేమలోనూ, శ్రీసాయి సేవలోనూ సంపూర్ణంగా అంకితమయ్యే దశకు నాంది అయ్యింది. చాలా కాలం తరువాత, తన జీవితంతో ఈ ముగ్గురు మహాత్ములతో గల అనుబంధాన్ని వివరించమని అడిగినప్పుడు, గురువుగారు ఇలా అన్నారు: **"శ్రీరమణమహర్షి నాకు పాత్రను (నా ఉనికి) చూపించారు, శ్రీపూండీస్వామి దానిని ఖాళీ (పరిశుభ్రం) చేశారు, శ్రీసాయిబాబా దానిని నింపారు."**

దీని తరువాత, ఆ యువమహాత్ముడు సుప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రమైన తిరుపతికి వెళ్ళారు. అక్కడ తిరుమల శ్రీవేంకటేశ్వరుని పవిత్ర ఆలయం చిన్ననాటి నుండే ఆయనను ఆకర్షించింది. ఈ సమయంలో ఆయన ప్రపంచాన్ని త్యజించడానికి బదులుగా, ఆ ప్రపంచంలో భాగమయ్యారు – తమ జీవనోపాధి కోసం పనిచేయడం ప్రారంభించారు. సోషియాలజీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులో చేరి, 1976వ సంవత్సరంలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీ పొందారు. ఒకవైపు తమ గురువైన శ్రీభరద్వాజ మాష్టరుతో అనుబంధాన్ని కొనసాగిస్తూనే, మరోవైపు తిరుమల శ్రీవారి ఆలయం చుట్టుపక్కల ఉన్న పవిత్రమైన కొండలలో దీర్ఘకాలంపాటు ఏకాంతంగా గడిపేవారు.

తమ గురువైన శ్రీభరద్వాజ మాష్టరుగారిపై ఉన్న ప్రగాఢమైన ప్రేమవల్ల, వారి శిష్యులుగానే ఉండిపోయి, అచంచలమైన భక్తితో ఆయనను సేవించుకున్నారు గురువుగారు. ఈ సమయంలో,



## గురుకృపాలహరి

మానవ పరిణామం సుమారు మూడు లక్షల సంవత్సరాల క్రితం మాటగా తెలియ చెపుతుంది మానవ శరీరమాన శాస్త్రము (anthropometry). ఎన్ని రూపాలుగా, మార్పులను పుణికి పుచ్చుకుంటూ తనను తాను మలుచుకుంటూ, మార్చుకుంటూ వస్తే ఈనాడు 'బుద్ధి'ని సిద్ధించుకుని తన ఆలోచనలను అణుమాత్రమైనా అంతర్యామిత్వం వైపుగా అడుగులు వేయించగలుగుతున్నాడో కదా మానవుడు! అందుకే కవి, వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్య తన 'అగ్నిధార'లో వ్రాస్తారు "భూగోళం పుట్టుక కోసం రాలిన సురగోళాలెన్నో, ఈ మానవ రూపం కోసం జరిగిన పరిణామాలెన్నో" అని. ఇంతటి మహత్తర కార్యాన్ని, రసస్పష్టిని మరచి, 'ఆనంద' జీవన భాండాన్ని దొర్లించి, దుఃఖం వైపు పరిగెత్తే మనిషిని సవ్యదిశలో, ఊర్ధ్వముఖదశలో, దైవంగా మలచే క్రమంలో, మనిషి మనిషిని తట్టిలేపి కర్తవ్యోన్ముఖుడ్ని చేసే కార్యంలో అవనికి వేంచేస్తున్న దైవం గురువు. మనిషిగా జన్మించి, సాటి మనిషిగా దుఃఖాన్ని పంచుకుని, సాంత్వననిచ్చి, తానూ కష్ట, సుఖాలను అనుభవిస్తూ (అనుభవిస్తున్నట్లు కన్పిస్తూ) చేయి పట్టుకు నడిపించే మహితాత్ముడు, మార్గదర్శి–గురువు. శంకర భగవత్పాదులు భారతావనికి నాలుగువైపులా నాలుగు పీఠాలనూ అధివసించి, కంచిలో కామకోటి పీఠాన్ని పాలిస్తూ సనాతన ధర్మానికి దారి చూపినట్లు చరిత్ర చెపుతుంది. తల్లి కామాక్షి చల్లని చూపు, ఆదిశంకరుల, తర్వాతి తరతరాల జగద్గురువుల ఆశీఃచంద్రికలు వెరసి జాతి అంతకు మునుపెన్నడూ చూడని, మానవమేధకు అందని, మస్తిష్కానికి అర్థం కాని జగద్గురుచంద్రులు శ్రీచంద్రశేఖర సరస్వతీ స్వామివారిగా ప్రభవించారు. ఒక భిన్నమైన విశేషమేమంటే మహాత్ముడు – పీఠాధిపతి ఏకరూపంలో విలసిల్లడం భారతీయుల బంగారు భాగ్యం. మా గురుదేవులు వారిని సజ్జన హృదయ 'పీఠాధిపతి'గా అభివర్ణించారు. ఆ మహాపురుషుని చెంతన ఎన్నెన్నో జీవన పాఠాలు, మరెన్నో జ్ఞాన, విజ్ఞాన, మానవతా కుసుమాలు, ప్రతి అడుగూ జాతికి దిశానిర్దేశమే ! ప్రతీ మాట తరతరాలకు దీపస్తంభమే. మానవత్వము, మహితతత్త్వము కలగలసిన ఆ మహాపురుషుని జీవితము "కూలంకషంగా అధ్యయనం చేసి అపారమైన వారి జీవితతత్త్వాన్ని ఆకళింపు చేసుకోవలసిన" అమృత కలశమే. మన కంచి 'స్వామి' కథలోకి అడుగులు వేద్దామా! మన ఊరు, మన ప్రాంతంలోని వారి అడుగుజాడలను గుర్తు చేసుకుందామా! పదండి...



**గురువుగారు :** అది వేరే విషయం. నిలుపుకోలేకపోవడం అనేటువంటి అస్పష్టత ఉన్నది చూశారా, నిలుపుకోలేకపోతున్నామని... అదే నేను చెప్పేది, అస్పష్టత అని. ఎందుకు నిలుపుకోలేకపోతున్నారు? మొన్నటిదాకా ఏమనుకున్నారు? ఇదిగో, నాకిది వచ్చేస్తే, ఈ కోర్టు కేసులో నుంచి బయటపడిపోతే ఇంకేమీ లేదు నాకింక మనసులో అనుకున్నాము. బయటపడిపోయాము. తాత్కాలికంగా ఉంటుంది ఆ ఆనందం. మళ్ళా పోతోంది. ఎందుకు పోతోంది? ఇంతకుముందు మీకున్నటువంటి దుఃఖానికి కారణం అది కాదు అని తెలియడంలేదా?

కాబట్టి మన దుఃఖానికి, మనం అసంతృప్తిగా ఉండేదానికి కారణం ఇంకేదో వేరే ఉండివుండాలి. అది ఏమిటి? కారణం ఏదైనా కావచ్చుగానీ ఆనందాన్ని ఇచ్చేది మాత్రం బాబా. ప్రాపంచికంగానైనా ఇచ్చేది ఆయనే అవుతున్నారు. కాబట్టి అసలా ఆనందం ఎలా ఉంటుంది? వీటి వేటికీ సంబంధం లేకుండా మనం ఆనందం పొందడానికి అవకాశం ఉన్నదా? అవకాశం ఉంటే, ఉన్నది అనేటువంటి ray of hope లాగా, ఒక ఆశాకిరణంలాగా మనకు బాబా ఉన్నారు. ఒక కిరణం కనిపిస్తోంది. ఇంకా దగ్గరకు పోతున్నాం. పోగా, పోగా, పోగా, పోగా జ్యోతిస్వరూపం కనిపిస్తుంది. ముందు మాత్రం మనకు కనిపించేది కిరణమే. ఇప్పుడు మనందరికి కూడానూ బాబా ఒక ఆశాకిరణంలాగా ఉన్నారు. దీన్ని ఇంకొక రకంగా చెప్పాలంటే, ఇంకొద్దిగా మీకర్థమయ్యే పరిభాషలో చెప్పాలంటే... శిరిడీకి పోతున్నాము, బాబా దగ్గరకు పోతున్నాము. "బాబా! నీకు శరణాగతి పొందాము" అని అంటున్నాము. ఇదిగో, నా దగ్గరకు కూడా వస్తున్నారు. "సార్! ఇంకేం లేదు, మేము టోటల్‌గా మీకు సరెండర్ అయిపోయాము" అని చెప్తున్నారు. వింటున్నాను. కానీ నిజంగా చెప్పాలంటే, ఎవరు శరణాగతి పొందారు? ఎందుకు శరణాగతి పొందాలసలు మీరు? బాబాకు మాత్రం ఎందుకు శరణాగతి పొందాలి? ఏదో ఒక కాంట్రాక్ట్ రాకపోతే కాంట్రాక్ట్‌కి సహాయం చేయగానే శరణాగతి పొందేయాలా? అట్లా మనం ఏదైనా కాంట్రాక్ట్ కోసం సహాయం చేసిన వాళ్ళందరికీ శరణాగతి పొందేస్తున్నామా? ఎందుకు శరణాగతి పొందాలి? ***(తదుపరి వచ్చే సంచికలో)*** ***– శ్రీబాబూజీ***



మాష్టరుగారు నిర్దేశించిన ప్రతి పనిని శ్రద్ధతో నిర్వహించేవారు, ఆయన ప్రతి సూచనను తు.చ. తప్పకుండా పాటించారు. వైవాహిక జీవితానికి దూరంగా ఉండాలని గురువుగారి అభిమతమైనా, వివాహం చేసుకొమ్మన్న తమ గురువుగారి సూచనను మరో ఆలోచన లేకుండా పాటించారు. తమ వైవాహిక జీవితంలోని అన్ని అంశాలను, శ్రీసాయిబాబా పట్ల తమకు గల భక్తి ప్రేమలను ఈ రెంటినీ ఎంతో పొందికగా ఒకదానితో ఒకటి పెనవేసుకొనేలా చేసుకొని, తమ గృహస్థ జీవితాన్ని అంకితభావంతో సంపూర్ణంగా నిర్వర్తించారు. సద్గురువునే కేంద్రంగా చేసుకొని, తమ ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక జీవితాలను ఎంతో సామరస్యంగా ఒక్కటి చేసి, తమ సద్గురువు, దైవమైన శ్రీసాయిబాబాపై గల భక్తితో దాన్ని మరింత శక్తివంతం చేసుకోవటం – గురువుగారు జీవితము మరియు బోధనలలోని విశిష్టత.

గురువుగారికి పిల్లల సంక్షేమం పట్ల ఉన్న శ్రద్ధ, ఆయనలోని సేవాగుణం వారికి విద్యను అందించే రూపంలో సహజంగానే వ్యక్తమైంది. వివాహమైన తరువాత, అత్యున్నత విద్యా ప్రమాణాలతో పాటు, పిల్లల్లో జిజ్ఞాసాస్ఫూర్తిని రగిలించే విధంగా ఆంగ్లమాధ్యమంలో ఒంగోలులో స్థాపించిన పాఠశాల, ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యుత్తమ పాఠశాలల్లో ఒకటిగా నిలచింది. శ్రీసాయిబాబా జీవితానికి సంబంధించిన పరిశోధనలు చేయటం, అరుదైన గ్రంథాలను, స్మృతులను అనువదించడం, అరుదైన ఛాయాచిత్రాలను వెలికితీసి అందించడం ఇలా శ్రీసాయిబాబా జీవితం మరియు ఆయన అవతారకార్యంపై సాధికారికత సాధించినవారిలో, భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచారు గురువుగారు. ***(తదుపరి వచ్చే సంచికలో)***

**మానవజన్మ లభించడం సులభసాధ్యం కాదన్నది ఎంత సత్యమో, సద్గురువు లభించడం కడు దుర్లభమన్నది కూడా అంతే సత్యం. తాపమే తీరని కోర్కెలకై వెంపర్లాడుతున్న ఈనాటి మనిషిని దైవంవైపు, ధర్మంవైపు అడుగులు వేయించడం ఎవరికి సాధ్యం? అది కేవలం గురువుకే సాధ్యం. ఎన్ని జన్మల పరిణామమో, పూజ్యగురుదేవుల సన్నిధి లభించడం, తన గురువుతో పెనవేసుకున్న ప్రతీ తలపు తన్మయత్వమే! వారి ప్రతీ అడుగు నుండి స్ఫూర్తిని పొందడమే. మన పాశ్చాత్య గురుబంధువు శ్రీ రామ్ బ్రౌన్ క్రోవెల్ గురుదేవుల గూర్చి, శ్రీరమణాశ్రమం ప్రచురణలో వెలువడే త్రైమాసిక పత్రిక "మౌంటెన్‌పాత్"లో వ్రాసిన "A Modern Saint inspired by Sri Bhagavan" అన్న చక్కటి శీర్షిక చి॥శృతి తన బ్లాగ్‌లో పొందుపరచడం జరిగింది. ఆ శీర్షిక తెలుగు అనువాదాన్ని మన గురుబంధువులు ఎంతో ప్రేమతో మనకు అందిస్తున్నారు. గురుదేవుల స్మరణ మనలో నూతనత్వాన్ని, మన లక్ష్యంపట్ల మరింత శ్రద్ధను పెంపొందిస్తుందని ఆశిస్తూ... –గురుకృప**

## గురుదేవుల అనుగ్రహభాషణం

**- 8 ఫిబ్రవరి 2003, తిరువణ్ణామలై**

***(గత సంచిక తరువాయి)*** కాలం ఈ రోజు, రేపు కాదు. దేశం తిరువణ్ణామలై, బెంగుళూరు కాదు. ఈ ముప్పైమంది మనుష్యులూ, ఆ మనుష్యుల్లో మీరూ ఉంటూ, వీటనన్నింటినీ కూడానూ మళ్ళా మీరు గమనిస్తున్నారు. అదే రకంగా ఇప్పుడు దీన్ని ఆధారం చేసుకొని ఒక చిన్న నవలో, ఏదో ఒకటి వ్రాయాలి అనుకున్నాడు ఒక రచయిత. ఒక క్రియేటివ్ ఒపీనియన్ ఉండేటువంటి ఒక ఆర్టిస్ట్ ఒక చక్కటి కథ వ్రాయాలనుకున్నాడు. ఇదే రకంగా కదా ఊహిస్తాడు మనసులో పాత్రలను, రకరకాల పాత్రలను. అందరూ... పోనీ, వాల్మీకి అనే ఆయన కావ్యం వ్రాశాడనుకుందాం. ఒక కల్పనా కావ్యం వ్రాశాడనుకుందాం. రావణాసురుడిని ఎందుకు సృష్టించాలి అసలాయన? రావణాసురుడి దృష్టితో ఆలోచించేటువంటి bad ఆలోచనల్ని ఎందుకు ఆలోచించాడని, అసలాయన? అందరినీ రాముళ్ళని చేస్తే పోలేదా? ఆడవాళ్ళందరినీ సీతల్ని చేస్తే పోలేదా? అదే కదా ఆయన ఆదర్శం. అందరూ రాముడిలాగా ఉండాలని, సీతలాగా ఉండాలని. అందరినీ సీతల్ని చేస్తే పోతుంది కదా? అందరినీ సీతల్ని చేసేస్తే, సీతకు వాల్యూ లేదసలు. అందరూ సీతలు కాకపోవడంతోనే సీత యొక్క వాల్యూ, అందరూ రాముళ్ళు కాకపోవడంతోనే రాముడి యొక్క వాల్యూ. ఆ contrastను చూపించదలచుకుంటే ఒక వెరైటీ చూపించాలి. ఒక వైవిధ్యాన్ని చూపించాలి. ఎంత వైవిధ్యమైన పాత్రలు సృష్టించేటువంటి రచయిత ఉంటే అంత గొప్ప రచయిత. 'వేయిపడగలు' వ్రాస్తే, ఇన్ని రకాల పాత్రలు సృష్టించాడు, అబ్బా! అదిరా, ఎన్ని వైవిధ్యమైన పాత్రలు అని అన్నాము. మరి ఒక మామూలు రచయితకే ఇంత, ఇన్ని వైవిధ్యమైన పాత్రలు చిత్రీకరించేటువంటి శక్తి ఉంటే, ఆయనను గొప్ప రచయిత అన్నప్పుడు, ఇందాక మీరు మొట్టమొదట అన్నారు, "భగవంతుని యొక్క సృష్టిలో" అన్నారు. అంటే భగవంతుడి యొక్క రచన. ఈ భగవంతుని యొక్క రచనలో మాత్రం వైవిధ్యం ఎందుకు ఉండకూడదు? ఆ వైవిధ్యం ఉండటంలోనే ఒక రసానుభూతి ఉంది. రచయితకీ రసానుభూతి ఉంది, దాన్ని చదివేవాడికీ ఉంది. మనల్ని సృష్టించే భగవంతుడికీ ఉంది, భగవంతుని

కలుగుతుంది. ఇంతవరకు ఆ టైప్‌గా మనం ఎప్పుడూ అది పొందివుండము. ఏదొచ్చినా సరే, మనకు ఏదో ఒక కోరిక ఉండి, జిలపుట్టి గీరుకుంటే వచ్చేటువంటి ఆనందమే మనకింతవరకు అలవాటు. జిల పుట్టకుండా కూడా మనం గీరుకోకుండా ఆనందం రావడమనేది మనకు అనుభవంలో లేని పని అది. అది ఒక్క సద్గురువు సన్నిధిలో అనుభవమవుతుంది. అలా అవ్వగానే ఏమవుతుంది? అబ్బా, ఇక్కడేదో ఉన్నట్టుంది, ఇదే మనం అనుకుంటుండేటువంటిది, అని అది కూడా అస్పష్టంగా దాంతో లింక్ అవుతూ ఉంది. అదీ బాబా పట్ల మనకు నిజంగా ఉండే ఎట్రాక్షన్.

అది సద్గురువు యొక్క సన్నిధి ప్రభావం. అదీ నేను చెప్పిన పెద్ద బండరాయి. అక్కడ పడింది బండరాయి ఇక. ఈ బండరాయి... అయితే అది అస్పష్టంగానే ఉన్నది మనకు. కాబట్టి ఏం చేస్తాం ఇమ్మీడియెట్‌గా, బాబాను కూడా, "ఓహో, ఈ కోరికలన్నీ తీరేదానికోసంగా ఈయన ఉపయోగ పడతాడేమో, ఈ బండ ఉపయోగపడుతుందేమో" అని ముందు ఇలా ప్రయత్నం చేస్తుంది మన మనసు. ఇంకా అవి ఉన్నాయి కనుక, అవన్నీ మనం పోగొట్టుకోలేదు కనుక.

బాబా ఏం చేస్తున్నారంటే, వాటిని కూడా fulfil చెయ్యడానికోసం ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. చేస్తూ, వీటి ద్వారా కాదు నిజంగా నీలో వచ్చేటువంటి సెక్యూరిటీ, దీనికంటే అతీతమైనది, వీటి వేటికీ సంబంధం లేకుండా వచ్చేటువంటిది ఒకటున్నది... అని, దీని యొక్క స్పష్టత పెరుగుతూ పోతుంది మనసులో. పోయి, పోయి, పోయి, పోయి, పూర్తి స్పష్టత వస్తుంది. పూర్తి స్పష్టత రావడమే మన దృష్టిలో... దానిని ముక్తనండి, మోక్షమనండి, నిర్వాణమనండి, ఏమైనా అనండి, బాబా సాక్షాత్కారమనండి. మనలో అస్పష్టంగా ఉండే బాబా యొక్క స్ఫురణ పూర్తిగా ప్రకటమై, స్పష్టీకరింపబడటం. స్పష్టరూపాన్ని ధరించడం. ఇది మనమంతా చేస్తుండేటువంటిది. మనకు జరిగేది ఇది. అర్థమైందా? కొంచెం కష్టంగా ఉందా?

**భక్తుడు :** కష్టం సార్.

**గురువుగారు :** ఎలా కష్టమో, ఏమిటో చెప్పండి. ఏం అర్థం కాలేదు దాంట్లో?

**భక్తుడు :** బాబా ఏదైనా తీర్చినప్పుడు హృదయం చాలా పొంగిపోయి ఎంతో ప్రేమగా ఉంటున్నది, కానీ అది నిరంతరంగా నిలుపుకోలేకపోతున్నాము, సార్.



మనకు తృప్తివస్తుందేమో, ఇది పొందితే తృప్తివస్తుందేమో అనుకొని, ట్రయల్ అండ్ ఎర్రర్ మెథడ్స్ మీద పోతున్నాం.

నాకిప్పుడు ఇంత దుఃఖం, ఇంత అసంతృప్తి ఎందుకుందనంటే... నాకు డి.పి.ఓ రెగ్యులర్ అయిపోవాలని ఈయన అనుకుంటాడు, ఇదిగో నాకు ఫలానా సాఫ్ట్‌వేర్ కాంట్రాక్ట్ రావాలి అని మీరనుకుంటారు, ఇదిగో ఇంకొక్క కాంట్రాక్ట్ వస్తే నాకింకా బాగుంటుందని ఆయన అనుకుంటాడు. ఇట్లా ఒక్కొక్కరు, ఒక్కో రకంగా అనుకుంటారు. అదైన తర్వాత దాని సంగతి మర్చిపోతాం మనం. ఇంకా ఏదో ఒకటి మిగిలివుంటుంది మళ్ళా. ఇది కాబోలు అని అనుకుంటూ ఉంటాం. ఇలా జీవితమంతా గడిపేస్తాం.

ప్రతి ఒక్కరిలో కూడానూ ఏదో తెలియనటువంటి అసంతృప్తి ఉన్నది, ఏదో పొందాలి... ఏది పొందాలో వాడికి తెలిసీ తెలియనట్టుగా ఉంటుంది, అస్పష్టంగా ఉంటుంది. దానికి స్పష్టత లేదు. కాబట్టి ఏమి పొందాలి అని మనసు ఆలోచించినప్పుడు ఏమవుతోంది? మనకు ఇంతవరకు, మనం పొందినటువంటి అనుభవాల్ని ఆధారం చేసుకొని, ఈ అనుభవాల దృష్ట్యా ఉండేటువంటి గోల్స్‌నే పెట్టుకుంటాం. ఉద్యోగము, మామూలుగా మనకు ఇంద్రియాల ద్వారా వచ్చేటువంటి వీటినే... వీటివల్లే మనం అది పొందవచ్చునేమో అనేటువంటి ఒక రూపం, మన మనసుకి మనం క్రియేట్ చేసుకుంటాం. వీటి గురించి అందరూ ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. సృష్టంతా ప్రయత్నం చేస్తూ ఉంది, మనమే కాదు. అది ఏమిటి? ఏది పొందాలనుకున్నాము? నా మనసులో అస్పష్టంగా ఉండేటువంటి ఆ రూపం ఏమిటి? అదెట్లా ఉంటుందనంటే, కరెక్ట్‌గా చెప్పాలంటే... ఎప్పుడో ఒక వ్యక్తిని చూశారు, ఆ వ్యక్తి పేరు మర్చిపోయారు. సడెన్‌గా తిరువణ్ణామలైలో రోడ్డు మీద, రమణాశ్రమం ముందు కనిపించాడు. మనసు గింజుకుంటుంది. తెలుసయ్యా నాకా వ్యక్తి, అబ్బా, నోట్లో ఆడుతూ ఉందబ్బా అనంటాము. రాదు. తెలుస్తున్నట్టు ఉంటుంది. తెలియదు. ఈ తెలిసీ తెలియకుండా ఉండేటువంటి ఒక అస్పష్టత మన మనసులో ఉంది.

ఇది ఒక సద్గురువు దగ్గరకు... శిరిడీకి పోయి బాబా దగ్గర కూర్చున్నప్పుడు ఈ యొక్క కారణాలేవీ కాదు, ఈ ప్రాపంచికంగా మనకుండే, మనకింతవరకు అలవాటుపడ్డటువంటి ఏ మీన్స్ ద్వారా కాకుండా, తెలియనటువంటి ఒక sense of security, ఒక peace, ఒక ఆనందం, మన మనసులో





యొక్క సృష్టిని అర్థం చేసుకుని, దానితో తాదాత్మ్యం చెందినటువంటి పాఠకుడి లాంటి మహాత్మునికీ అదే భావన కలుగుతుంది.

**భక్తుడు :** వినడానికి బాగానే ఉంది కానీ పాత్ర నలిగిపోతున్నాడు కదా?

**గురువుగారు :** పాత్ర, పాత్రల కోసం నలిగిపోతాడు. నలగాలి. నలగడంలోనే ఉంది అది. ఈ పాత్ర నలుగుతూ ఉంటే, ఎంత నలిగిపోతే, చూసినటువంటివాడు, అది చదివినటువంటివాడు అంత ఎంజాయ్ చేస్తాడు. వ్రాసినవాడూ ఎంజాయ్ చేస్తున్నాడు, ఇది రచనే అని తెలిసినటువంటివాడూ ఎంజాయ్ చేస్తాడు. అయితే అంతమాత్రం చేత బాధపడకుండా ఏమీ ఉండదు. ట్రాజెడీ చదువుతున్నాం మనం, ఒక ట్రాజెడీ. ఎందుకు? ఆ రక్తసంబంధం సినిమా ఉంది. దాన్ని చూసి ఏడవని వాడు లేడు. చూస్తారు, భోరున ఏడుస్తారు, కళ్ళనీళ్ళు తుడుచుకుంటారు. అబ్బా, ఏం సినిమారా అది... మళ్ళీ ఇంకోసారి చూస్తారు. వాళ్ళు అట్లా కష్టాలు పడుతుంటే వీడికి తమాషానా, శాడిస్టా వీడేమన్నా? వ్రాసిన రైటర్ శాడిస్టా, ఆ చేసిన డైరెక్టర్? ఆ సినిమా చూసినంతసేపూ పాత్రలతో తాదాత్మ్యం చెందాం మనం. వాళ్ళతో పాటు ఏడ్చాము. వాళ్ళతో పాటు నవ్వాము. కానీ నవ్వుతున్నా, ఏడుస్తున్నా ఇవి పాత్రలేనూ అనేటువంటి ఒక అవేర్‌నెస్ ఎక్కడో ఉంది మనలో. తాదాత్మ్యం చెందినప్పటికి కూడానూ, మనం ఏడ్చినా సరే. అందుకని అవగానే, అబ్బా! ఎంత బాగుందిరా ఇది, ఇంకొక్కసారి చూడాలి మళ్ళా... ఏం స్వామీ, ఎన్నిసార్లు చూశారు మీరు?

**భక్తుడు :** మూడువందలసార్లు చూశాను.

**గురువుగారు :** మూడువందలసార్లు చూశాడట. ఆయన ఎంత పెద్ద శాడిస్ట్ అయివుండాలి? ఒక ట్రాజెడీని, వాళ్ళంత కష్టాలు పడుతూ ఉంటే, చూస్తూ ఉన్నాడంటే ఏమనుకోవాలి, చెప్పండసలు? దాన్నే **రసానుభూతి**, **Aesthetic sense** అంటారు.

ఈ సృష్టిలో ఉండేటువంటి వైవిధ్యాన్ని ఆ రకంగా మనం చూడటం ద్వారా ఆ రసానుభూతిని పొందడమే **ఆధ్యాత్మిక అనుభూతి.** బాబా అటువంటి రసానుభూతిని పొందినటువంటి స్థితిలో ఉన్నారు. ఇంకొక రకంగా చెప్పాలంటే... ఇప్పుడు చంద్రశేఖర్‌గారు బెంగుళూరు వెళ్ళి ఇదంతా ఆలోచించుకుంటూ ఉంటే, దాంట్లో ఆయన మనసులో చంద్రశేఖర్ పాత్ర ఉంటుంది చూశారా? దాంట్లో ఆయనా ఉన్నాడు. ఆ పాత్రకి, చంద్రశేఖర్‌కి ఉండే లింక్ ఏమిటి? ఊహించేటువంటి



చంద్రశేఖర్‌కి, ఊహల్లో ఉండే చంద్రశేఖర్‌కి ఉండే లింక్ ఏమిటి? అటువంటి లింక్, ఆ ఊహించేటువంటి ఆయనకు, బాబాకూ ఉంటుంది. ఇదంతా కూడానూ **"అన్ని జీవుల్లోనూ నేనే ఉన్నాను",** అంతటా ఆయనే ఉన్నాడు అనేటువంటి ఆయన అనుభవంలో ఆయన చెప్తున్నారు. ఆ అనుభవం మనకూ వచ్చిన రోజున, ఇదంతా కూడానూ ఒక రక్తసంబంధం సినిమాలాగానో, కామెడీలాగానో ఉంటుంది. ఆ పాత్రలతో పాటు మనమూ బాధపడతాం, మనమూ నవ్వుతాం, ఏడుస్తాం, కష్టపడతాం. అయినా దాంట్లో ఒక రసానుభూతి ఉంది. అందుకని **"రసో వై సః"** అన్నారు. అదీ ఆ 'రసం' అంటే. నువ్వడిగావు ఈ ప్రశ్న చాలారోజుల క్రితం.

**భక్తుడు :** ఏ ప్రశ్న సార్ అది...

**గురువుగారు :** అది వద్దులే, ఆయన ప్రశ్నలే అది. మనకెందుకు సంస్కృతం?

**భక్తుడు : "రసో వై సః"** అంటే ఏమిటి, సార్?

**గురువుగారు :** ఈ రసానుభూతి, ఆ Aesthetic sense, అది మన జీవితంలోనూ రావాలి. మన జీవితంలో జరిగే సంఘటనలపట్లా రావాలి, ప్రక్కన వాడి జీవితంపట్లా రావాలి. ఈ యొక్క మొత్తం సృష్టిపట్ల అటువంటి రసానుభూతిని పొందగలగడమే నిజమైన ఆధ్యాత్మిక అనుభవం. దానికే ఇవన్నీ, మనం చేసే ప్రయత్నాలన్నీ కూడానూ. ఈ రసానుభూతిని పొందితే సమానత్వం లేదే అనే ప్రశ్న రాదు. ఎందుకంటే సమానత్వం అనేటువంటిది అప్పుడు మీనింగ్‌లెస్‌గా తోస్తుంది. అది పొందనంతవరకూ దానికి ఆన్సర్ లేదు. అది యాక్సెప్ట్ చేయకుండా మనం ఉన్నంతవరకూ వేరే మార్గమే లేదు, వేరే ఆలోచనే లేదు... ఎందుకు అనేదానికి!

మేమట్లా అనుకోమండీ, ఇదంతా కూడా ఒక రచయిత మనసులో ఉండే ఊహ అని మేమనుకోవడంలేదు అనుకున్నప్పుడు, ఈ సమానత్వం సాధించడానికి ఏం చేయాలో అది మీరు చేయాలి. ఇమ్మీడియెట్‌గా ఏం చేయాలి? మీకు ఈ సమానత్వం లేకపోవడమనేది కష్టంగా ఉండేటప్పుడు, మీ ఆస్తిపాస్తులన్నీ అందరికీ కూడా దానం చేయాలి. అప్పుడు అసలు నిజంగా చేసిన వాళ్ళవుతారు. ఇద్దైనా చేయాలి, అద్దైనా చేయాలి.

అది హ్యాపీ కనుక మనం మొదటిదానికే పోదాం, ఆటోమాటిక్‌గా. కాబట్టి సమానత్వం కోసం, ఈ రోజు ఆర్థిక సమానత్వం కోసం నిజంగా చిత్తశుద్ధితో ప్రయత్నం చేసేటువంటివాడు, వాడు





నాకు నచ్చుతాడు. లేదా ఈ రకమైన రసానుభూతిని పొందే దానికోసం ప్రయత్నం చేసేవాడూ నచ్చుతాడు. ఇద్దరూ తెలియకుండా ఆ సమానత్వం కోసమే ప్రయత్నం చేస్తున్నారు. ఒకడు ఆ రసానుభూతిలాగా ఆలోచించకుండా dry factsలో factగా చూస్తూ, ఈ factsలో నుంచే మార్పు తేవాలని ప్రయత్నం చేస్తున్నాడు. ఇంకొకడు ఆ రకంగా ప్రయత్నం చేస్తున్నాడు. ఇద్దరి యొక్క ఉద్దేశ్యాలూ మంచివే. అది మన యొక్క అనుభవాన్ని బట్టి, మన సంస్కారాన్ని బట్టి ఉంటుంది.

**భక్తుడు :** గత జన్మ కర్మఫలం వల్ల అటువంటివన్నీ జరుగుతాయి అని కాదా?

**గురువుగారు :** బాబాలాంటి మహాత్ములందరూ కూడా అదే చెప్పారు. కానీ అటువంటి కాన్సెప్ట్ మనం దగ్గరకు తీసుకురాకపోవడమే మంచిది. బాబా చెప్పారు కనుక అదలా అయివుంటుంది అని అనుకొని, ఇప్పుడు మనకుండేటువంటి మన ఆలోచనల ద్వారా అందగలిగినంత మీన్స్‌లో ఎంతవరకు ఉంటుందో, ఆ అనుభవాన్ని, దానిని మాత్రమే పట్టుకొని పోగలగడమనేటువంటిది మనకు కరెక్ట్ అయినది. కర్ర విడిచి సాము చేయకుండా ఉండటం. లేకపోతే ఏమవుతుందంటే, వెళ్ళి ఆ maze of the conceptsలో పడిపోతాము. అదెక్కడికి తీసుకుపోతుందో తెలియదు మనకు.

మనకుండే resources ఏమిటి? మన యొక్క అనుభవం ఏమిటి? మన అనుభవానికి ఎంతవరకు ఏ సత్యం అందుతుంది అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, మన అనుభవానికి అందినంత సత్యాన్ని మాత్రమే అంటిపెట్టుకొని ముందుకుగానీ పోగలిగినట్లయితే, కర్ర విడిచి సాము చెయ్యకుండా ఉంటాము. గత జన్మ ఉండవచ్చు, ఉండకపోవచ్చు. దాంతో మనకి సంబంధం లేదు. ఇప్పుడు మనకు భగవంతుడు చాలామందికి, ఇక్కడుండే వాళ్ళలో చాలామందికి అన్నీ ఇచ్చాడు. మరీ తిండికి లేకుండా ఉండేవాళ్ళు ఎవరూ లేరిక్కడ. ఒక పెద్ద ప్రమోషన్ లేకపోతే పోయిండొచ్చేమోగానీ, ఉండేంతలో మంచి పోస్టులే ఉన్నాయి అందరికీ. కానీ అన్నీ ఉన్నా, ఒకవేళ ఆ పోస్ట్ వచ్చినా, లేదా మనమనుకున్న కాంట్రాక్ట్ వచ్చినా, ఇంకా ఏదో పొందాలి, ఏదో వెలితి. ఏమిటో మనకు తెలియదు. ఏమిటో అది, మనకు కావాలి.

ఈ కావాలనుకోవడం వల్ల ఏమనుకుంటున్నాం? అది కావాలేమో, ఇది కావాలేమో, అది పొందితే